# 13

# ముగింపు బుద్ధి మాటలు

## (13:1-25)

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక, ఒక ప్రబంధము, శాస్త్రోపదేశ గ్రంథము మరియు పత్రికల సమూహారమైయున్నది గనుక క్రొత్త నిబంధనలో ఒక ఏకైక విశిష్ట స్థానము కలిగియున్నది. దాని ముగింపు మొదటి శతాబ్దపు పత్రికల లక్షణములను కలిగియున్నది. అయితే అది ఒక సరియైన ముగింపైయున్నది. ఈ విధమైన ముగింపుకు "ఉపసంహారం" అనేది ఒక సాంకేతిక పదమైయున్నది. అది *peroratio*[1] అనే లాటిన్ భాషనుండి వచ్చినది. ఒక రచయితగాని ఒక ప్రసంగీకుడుగాని తన వాదనలకు మరియు తన భావావేశమునకు సంబంధించిన ఫిర్యాదులను ఒక ఉపసంహారంలో కథా సారాంశ సంగ్రాహమును యిస్తాడు. ఈ అధ్యాయము ఒక తదుపరి రచయిత చేత చేర్చబడియున్నది అని విశ్వసించడానికి ఇక్కడ ఏ విధమైన కారణము లేదు.

పూర్వకాలపు లోకములో, పాఠకులు వర్తమానమునకు విధేయులవ్వడానికి ఈ రకమైన ముగింపుతో విజ్ఞప్తిచేయుదురు. రచయిత పింసించబడి శ్రమలపాలైన క్రైస్తవులను, గతకాలపు నాయకులను, మరియు క్రీస్తు శ్రమను గుర్తు చేయడము ద్వారా ఇలాంటి ముంగిపునకు వచ్చాడు (వచనములు 3, 7, 12). తన చిత్తశుద్ధిని సరియైన రీతిలో ప్రశ్నించబడియుండలేదని అతడు తెలియజేసాడు (వచనములు 18, 19). బాగుగా రూపొందించిన ముగింపు, బయటనుండి వచ్చే ప్రమాదాలను గురించి అనగా "ఇంతకుముందు ప్రత్యక్ష గుడారములో సేవ చేసినవారైన" సహచరులు, నూతన పరలోకసంబంధమైన సహవాసములో పాలిభాగస్థులు కానివారినుండి సంభవించే ప్రమాదాలను హెచ్చరించడము జరిగినది (వచనము 10). రచయిత యొక్క చివరి గద్దింపు మాటలు సంపూర్ణముగా మిగతా గ్రంథములోని వాటికి అనుగుణముగా ఉన్నాయి. గ్రంథము యొక్క తర్క భాగము మన వెనుక ఉన్నది, కాని ఇట్టి విషయాలను పేర్కొనుటవలన ప్రాముఖ్యమైన విషయాలను మరియు ముఖ్యమైన సారాంశాలను గురించి జ్ఞాపకాలను నూతనుత్సాహముతో బలపరుస్తున్నాయి. ఒక మంచి ముగింపు క్లుప్తముగా ఉంటుందని గ్రీకు బోధకులు భావించారు, మరియు ఈ ప్రసంగమునకు సంబంధించిన ముగింపును అందించుటకు మూడు లేక నాలుగు నిమిషముల సమయమును తీసుకొనుట వలన ఆ అర్హతను కలిగియుంది.[2]

తన ప్రసంగ ప్రదర్శన ముగింపులో, రచయిత వివిధములైన సంఘ సంబంధమైన మరియు వ్యక్తిగత పనికి సంబంధించిన, ఆతిథ్యము, చెరశాలలో సువార్త సేవ, గృహనిర్వాహకత్వము, పరిచర్య, సంఘ నాయకులకు విధేయత చూపించుట మరియు ప్రార్థన మొదలైనటువంటి విషయాలను తెలియజేస్తూ ప్రోత్సాహించడము జరిగినది. యూదా మతానికి సంబంధించిన "సహవాసమును విడిచిపెట్టి" మరియు తాను "ప్రోత్సాహించిన మాట" నుబట్టి (13:13, 22) సహనము కలిగి, పట్టుదలతో తన గ్రహీతలు ఉండాలని

కోరుచూ, అతడు ఒక చివరి అభ్యర్థనను తెలియపరుస్తూ ఉన్నాడు. నేటి క్రైస్తవులకు ఈ అధ్యాయములో ఉన్న దాని కన్నా ఎక్కువగా సరితూగగలిగిన విషయాలు ఏవీ లేవు. దేవునికి సేవ చేయడమంటే, కానుకలిచ్చుట మరియు సాటి వారిని ఆదరించుట అని రచయిత నొక్కి చెప్పుచున్నాడు. హెబ్రీ సహోదరులు అంతకు ముందే అటువంటి జాగ్రత్తను ప్రదర్శించియున్నారు (6:10).

## ప్రేమించుటకు గుర్తుంచుకొనుము (13:1-6)

### 13:1-3

**[1]సహోదర ప్రేమ నిలువరముగా ఉండనీయుడి ఆతిథ్యము చేయ మరవకుడి; దానివలన కొందరు ఎరుగకయే దేవదూతలకు ఆతిథ్యముచేసిరి. [2-3]మీరును వారితోకూడ బంధింపబడినట్టు బంధకములోనున్న వారిని జ్ఞాపకము చేసికొనుడి. మీరును శరీరముతో ఉన్నారు గనుక కష్టముల ననుభవించుచున్నవారిని జ్ఞాపకము చేసికొనుడి.**

**వచనము 1. సహోదర ప్రేమ** అనునది, *philadelphia* అను సుపరిచితమైన మాటనుండి అనువదించబడినది, ("సహోదర సంబంధమైన ప్రేమ")[3] మరియు ఒకరి పట్ల ఒకరు కనబరచే సాధారణమైన సహోదర, సహోదరీల మధ్యనున్న సహజ సిద్ధమైన ప్రేమయైయున్నది. పౌలు ద్వారా (రోమీయులకు 12:10; 1 థెస్సలొనీకయులకు 4:9) మరియు పేతురు ద్వారా (1 పేతురు 2:17; 2 పేతురు 1:5-8) తరచుగా ఇటువంటి ప్రేమ అవసరతను గురించి నొక్కివక్కాణించడము జరిగినది.

యేసు వారి పట్ల చూపించిన తన ప్రేమ దృష్టాంతము వలన, తన ప్రజలను నిజమైన సహోదరీ సహోదరులుగా తీర్చిదిద్దాడు, అది వారి మధ్యనున్న ప్రేమను అభివృద్ధిపర్చడానికి దోహదపడినది (యోహాను 13:34, 35). ఆయన ఇలా చెప్పెను, "మీరు ఒకనినొకరు ప్రేమింపవలెనని క్రొత్త ఆజ్ఞను ఇచ్చుచున్నాను; *నేను మిమ్మును ప్రేమించినట్టే* మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను. మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైనయెడల దీనిబట్టి మీరు నా శిష్యులని *అందరును* తెలుసుకొందురనెను" (ఒత్తి పలికినది చేర్చబడినది). ఈ హెబ్రీయులు ఎవరైతే క్రీస్తునందు ఇప్పుడు సహోదరులైయున్నారో వారు సహోదర ప్రేమ కలిగియున్నారు, కాని దీనిని కొనసాగించడములో వారు కృషి చేయవలసిన వారైయున్నారు.

యెరూషలేములోని వివిధ తెగల మధ్య జగడములు పెరుగుతున్నప్పటికిని యూదా జాతికి చెందిన వారంతా కొంతవరకు కుటుంబ బంధము కలిగియున్నారు. వారి అనైక్యత క్రీ.శ. 70లో భయంకరమైన పర్యవసానాలకు దారితీసింది. యెరూషలేములోని యూదుల మధ్యనున్న రాజీలేని పదునైన విభజన, రోమా సైన్యానికి లోబడడానికి బదులుగా వారు తిరస్కరించడానికి ఒక వాస్తవమైన కారణమైనది. అదే విధముగా యూదా క్రైస్తవుల మధ్యనున్న సహోదర ప్రేమ రాహిత్యము కూడా పెరుగుతూ వచ్చింది.

ఈ పరిశుద్ధులందరు ఏకముగా తండ్రితో ఉన్నారు గనుక, ఏ విధముగానైనను, వారిని "సహోదరులని" పిలుచుటకు యేసు సిగ్గుపడలేదు (హెబ్రీయులకు 2:11). ఒక గొప్ప సహోదరత్వమునకు క్రీస్తు యేసే స్థాపకుడైయున్నాడు, అది సభ్యులందరు కలిగియుండాల్సిన ప్రేమ (1 పేతురు 2:17). సహోదరత్వము అంటే ఏమిటో తెలుసుకొనవలసిన అవసరత

ఇందులో ఇమిడియున్నది. ఒక్కసారి అది నిశ్చయమైతే, దానికి సంబంధించి భాగస్తులైయున్న వారిని ప్రేమించడానికి మనము శ్రద్ధగల ప్రయత్నము చేయగలము. వెనుకనున్న దేవాలయ సంబంధమైన వాటిని విడిచే పరిశుద్ధ పట్టణము, మరియు దాని మతమును విడిచి యేసు యొక్క శిష్యులకు సంబంధించిన విశ్వాస పూరితమైన బంధములో పాలిభాగస్తులగుటకు ఈ క్రైస్తవుల సహోదరత్వము నిర్ణయించబడుతుంది.

మార్పు చెందిన యాజకులే హెబ్రీ పత్రిక యొక్క చదువరులైయున్నయెడల, ధర్మశాస్త్రబోధకులుగా వారి స్థానము వారి సహోదరులకన్నా కొంత ఉన్నతమైయున్నట్లుగా భావించేలా చేసింది; నిజమైన సహోదర ప్రేమను వారు కలిగి ఉన్నట్లయితే అటువంటి మనస్సును జయించగలిగి ఉండవలసి ఉంది. దేవుని కుమారులుగా క్రీస్తు ఎవరినైతే అంగీకరిస్తున్నాడో వారందరిని మనము ప్రేమించడము ఆదర్శప్రాయముగా ఉంటుంది – విశ్వాసము చేత క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన వారు దేవుని కుమారులైయున్నారు (గలతీయులకు 3:26, 27).

విశ్వాసములో బలహీనులైన వారిపట్ల ప్రత్యేకమైన శ్రద్ధను కనపరుస్తూ మన సహోదరీ సహోదరులందరిని అధికమైన స్థాయిలో ప్రేమించడానికి ఆత్రుతగలవారమై ఉండవలసియున్నది. మత భేదము కలిగించు వానిని ప్రేమించటము కష్టముగా ఉంటుంది; కాని అతని పట్ల కూడ ప్రేమను విస్తరింప చేయుట ద్వారా ఆతని మత భేద భావాన్ని గద్దిస్తూ ప్రేమగల సహవాసములోనికి మళ్ళించగలము (1 థెస్సలొనీకయులకు 5:14, 15; చూడు 2 థెస్సలొనీకయులకు 3:6). మనలో సహోదర ప్రేమ ఒకరి నొకరు ప్రేమిస్తూ చివరికి ఒకరికొరకు మరణించడానికి చాలినంత బలముగలదైయుండాలి (1 యోహాను 3:16, 17). సహోదరులు ఐక్యత కలిగి జీవించుట ఎంతమేలు ఎంత మనోహరము (కీర్తనలు 133:1)! మన సహవాసములోని బలహీనులకు సహాయము చేయడానికి గల అవకాశములను వెదకడానికి ప్రయాసపడదాము (రోమీయులకు 15:1, 2; గలతీయులకు 6:10).

తరిగిపోతున్న సహోదర ప్రేమకు సంబంధించి ఒక తీవ్రమైన ప్రమాదము అక్కడ సంభవవించబోతున్నది, లేకపోతే ఈ ఆజ్ఞ ఇవ్వబడి ఉండేది కాదు. క్రీ.శ. 70లో యెరూషలేము ముట్టడి కాలములో సాటి యూదుల మధ్యనున్న చిన్న తగాదాలు మరియు విభేదములు, వర్గాల మధ్య భేదాలు పూర్తిగా వారి ప్రేమను నాశనము చేసియున్నది.

యూదా క్రైస్తవులైన ఒక ప్రత్యేకమైన జనాంగానికి ఈ పత్రిక చదివి వినిపించబడి ఉన్నట్లయితే వారు విభజించబడి ఉండే సమయానికి అప్పటికి ఆ దినము సమీపిస్తూ ఉన్నది. తక్షణ ప్రమాదము లేనప్పటికిని కొందరైతే తమ గృహాలను విడిచిపెట్టి పారిపోవడానికి నిశ్చయించుకొన్నారు, ఎందుకంటే, పారిపోవాలని (మత్తయి 24:15–22; మార్కు 13:14–20; లూకా 21:20–24). యేసు వారికి చెప్పిన మాటలను వారు విశ్వసించియున్నారు. అది సహవాసమునకు సంబంధించిన ఒక తప్పని సరియైన పరీక్షగా వచ్చియున్నది, మరియు అది సహోదర ప్రేమకు హింస కలుగజేసి యుండవచ్చును.

**వచనములు 2–3. పరదేశులకు ఆతిథ్యము** యిచ్చుట సహోదర ప్రేమకు సంబంధించిన ఒక అనుభవ పూర్వకమైన ప్రదర్శనయైయున్నది. మధ్య ప్రాచ్య తూర్పు దేశాలలో “ఆతిథ్యమిచ్చుట” అనేది స్నేహభావానికి ఒక ప్రత్యేకమైన సూచనగా ఉన్నది.

ప్రాముఖ్యముగా శ్రమల కాలములలో తీవ్రముగా సహాయమందించవలసిన అవసరత ఒక సాంప్రదాయముగా ఉన్నది, కాని ఆతిథ్యముపొందు వారికి ఒకని గృహము తెరువబడడము అనేది కొందరికి శిక్షార్హమై ఉంటుంది. ఇట్టి భావమును ఖండించుచు పేతురు వారిని హెచ్చరిస్తున్నాడు మరియు "సణుగుకొనకుండ" (1 పేతురు 4:9) "ఆతిథ్యమియ్యవలెనని" వారిని కోరుతున్నాడు. ఆతిథ్యము చేయడానికి ఆదిమ క్రైస్తవులకున్న ఈ సిద్ధపాటు క్రైస్తవేతరులకు వెక్కరింతగా లేనప్పటికి ఆశ్చర్యానికి ఆధారమైయున్నది."[4] విధవరాండ్రులలో ఒకరుగా ఉండుట "ఆతిథ్యము" ఒక అర్హతయైయున్నది (1 తిమోతి 5:9, 10). ఔదార్య క్రియలు చేయడానికి సహకారము చేసిన స్త్రీలు స్పష్టముగా తమంతట తాముగా చేసిన క్రియలను చూపించుట ద్వారా తమ అర్హతను రుజువుపర్చుకున్నారు. రోమీయులకు 12:13లో ఆతిథ్యము ఇవ్వవలెనని పౌలు ప్రతి ఒక్కరిని ఆజ్ఞాపించాడు.

**కొందరు ఎరుగకయే దేవుదూతలకు ఆతిథ్యముచేసిరి** అని రచయిత చెప్పియున్నాడు. ఆదికాండము 18 మరియు 19 అధ్యాయాలలో వ్రాయబడియున్న అబ్రాహాము మరియు లోతు అతని మనస్సులో ఉండి ఉంటారా? ఏ సందర్భములో తాను దేవునికి మరియు దేవదూతలకు తెలియకయే ఆతిథ్యము ఇచ్చియున్నాను అని అబ్రాహాము గ్రహించాడనేది అనిశ్చయము, అయితే, తప్పనిసరిగా తన జీవితానికి సంబంధించిన అత్యంత ఉత్సాహకరమైన దినాలలో అసాధారణ అతిథులుగా వచ్చిన వీరికి ఆతిథ్యము ఇచ్చియున్న సంగతిని అబ్రాహాము పునరాలోచన చేసి గ్రహించియుండగలడు (చూడు న్యాయాధిపతులు 6:11-24; 13:2-21). దాదాపుగా క్రీ.శ. 95లో, రోముకు చెందియున్న క్లెమెంటు, "అతని యొక్క విశ్వాసము మరియు ఆతిథ్యమునుబట్టి (అబ్రాహాముకు) అతని వృద్ధాప్యములో ఒక కుమారుడు అనుగ్రహించబడ్డాడు ... లోతు తన ఆతిథ్యము మరియు దైవభక్తిని బట్టి సొదోమా నాశనమునుండి రక్షింపబడ్డాడు ..."[5] "పరదేశులు"లకు ఆతిథ్యమిచ్చి ఆదరించే ఈ సూత్రము ప్రేమతోను మరియు దయతోను కూడియుండి, ధర్మశాస్త్రము వలన కోరబడియున్నది (లేవీయకాండము 19:34). ఇది "అతిథి-ప్రేమ"యై యున్నది (*philoxenia*).

మొదటి శతాబ్దము కాలములో సత్రములలో ఉండటమనేది చాల ఖర్చుతో కూడిన వ్యవహారమైయున్నది, కనుక ఆతిథ్యమును ఇచ్చుటకు అత్యంత అవసరమైన మరియొక కారణముగా ఉన్నది; అంతేగాకుండా వసతి గృహములు నేరపూరిత అవినీతి కార్యక్రమాలకు కేంద్రములైయున్నవి. శ్రమలపాలైన వారు మరియు తమ గృహాలనుండి వెళ్ళగొట్టబడినవారు క్రైస్తవ ఆతిథ్యమును పొందటానికి గొప్ప అవసరతను కలిగియున్నారు. కాబట్టి సాటి సహోదర సభ్యుల యెడల ఈ విధమైన ఆచరణను అమలుపరచవలసిన బాధ్యత అవసరత సంఘమునకున్నది, అది చాల ప్రాముఖ్యమైనది. ఈ పూటకూళ్ళ ఇళ్ళు, సత్రములు (లాడ్జిలు) నేటి యుగములోని మన బాధ్యతను తీసివేయలేవు. ఆతిథ్యము అనేది ఒక క్రైస్తవునికి విధియైయున్నది. ఆ విధముగా చేయుటవలన ఒకవ్యక్తి సంఘ పెద్ద అగుటకు అర్హత కలుగజేయుచున్నది (1 తిమోతి 3:2). ఒక పెద్ద యొక్క భార్య తన పూర్తి సహకారము అందించినప్పుడు ఈ అర్హతను పొందుకొనగలుగుతాడు.

విశ్వాసమును బట్టి ఇంతకు ముందే చెరశాలలో బంధీలుగా ఉన్నా క్రైస్తవులపట్ల హెబ్రీయులు తమ అక్కరను ప్రదర్శించారు (10:32-34). వారు **బంధకములో నున్న వారిని**

**జ్ఞాపకము చేసుకొనుట** మాత్రమేగాకుండా, వారుకూడ వారితో పాటు **బంధింపబడినట్టు** భావించి ప్రవర్తింపవలసినవారైయున్నారు (చూడు రోమీయులకు 16:7).[6]

**మీరును** సంఘమను **శరీరముతో ఉన్నారు** మరియు సహవాసములో ఉన్నారు (1 కొరింథీయులకు 12:25; ఎఫెసీయులకు 1:22, 23). కేవలము సహాయము అందించుడని ఆజ్ఞ ఇచ్చుటకంటె సాటి బంధీలవలె ఉండుడని ఈ పత్రిక పాఠకులను చిత్రీకరించడం ఎంతో ఎక్కువ క్రీయాశీలమైన గద్దింపై ఉన్నది. హింసింపబడుతున్న బాధితులతో కూడా గొలుసులతో బంధింపబడియుండుట అనేది ఆలోచించడానికే ఎంతో కష్టముగా ఉంటుంది కదా! మనలో చాలా మందికి చెరశాలలో వేయబడటమనేది ఆలోచించడానికే ఊహాతీతముగా ఉంటుంది. కాబట్టి, సందర్భానుసారముగా చెరసాలలను దర్శించడాలు, బహుశా చెరశాల సేవా పరిచర్యలో భాగముగా ఉండి, ఒక వ్యక్తి స్వాతంత్ర్యము కోల్పోవడానికి ఉన్న కారణము ఏమిటి అనే దానికి సంబంధించిన విషయాన్ని కొద్దిగానైన వివేచించడానికి మనకు సహాయముగా ఉంటుంది. చెరశాలలో ఉన్న వారిని "జ్ఞాపకము" చేసుకోవడం అంటే, "వారిని గురించి ఆలోచించుట కంటే" అధికమైనది. వారికి నిరంతరము సహాయమును అందించుటయని దాని భావమైయున్నది.

అక్కర మరియు పంచుకొన ఆత్మ గలవారై యుండుట ఆదిమ సంఘ చరిత్ర కాలములో (అపొస్తలుల కార్యములు 2:44-47) విదితమైయుంది. క్రొత్త నిబంధన యుగమంతా అటువంటి స్వభావము క్రమముగా కొనసాగించబడింది (అపొస్తలుల కార్యములు 12:5, 12; 15:22, 25). పౌలు 1 కొరింథీయులకు 12:26 వ్రాస్తున్నప్పుడు ఖైదులో ఉన్నవారిపట్ల ఈ విధమైన ఆలోచన తన మనస్సులో కలిగియున్నాడు. అతడు రోమా చెరసాలలో కూర్చుని ఉన్నప్పుడు "లూకా మాత్రమే నాతో ఉన్నాడు" అని ఆ అపొస్తలుడు వ్రాసాడు (2 తిమోతి 4:11ఎ). "నా సంకెళ్లను గూర్చి సిగ్గుపడక శ్రద్ధగా నన్ను వెదికి, కనుగొని అనేక పర్యాయములు ఆదరించెను" (2 తిమోతి 1:16) అని ఒనేసిఫోరును గురించి ఒక గొప్ప అభినందనను తెలియజేసారు. "బంగారు సూత్రము"ను పాటించినట్లయితే ఖైదీల పట్ల శ్రద్ధవహించడానికి మనము ఆ ఆదేశానికి విధేయులమైయుందుము (మత్తయి 7:12).

### 13:4-6

**4వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనది గాను ఉండవలెను; వేశ్యా సంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును. 5ధనాపేక్షలేనివారై మీకు కలిగినవాటితో తృప్తిపొందియుండుడి.**

**-నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయననే చెప్పెను గదా. 6కాబట్టి**

**-ప్రభువు నాకు సహాయుడు, నేను భయపడను, నరమాత్రుడు నాకేమి చేయగలడు? అని మంచి ధైర్యముతో చెప్పగలవారమై యున్నాము.**

**వచనము 4.** కుటుంబానికి సంబంధించిన ఏ ఆటంకమైన మొత్తము సమాజానికే ఆటంకము అవుతుందని రచయిత స్పష్టముగా పరిశీలించి చూసాడు. వివాహము అనేది కేవలము ఒక "కాగితపు ముక్క" కాదు. దేవుడే దానిని ఆజ్ఞాపించాడు. పరిత్యాగ

పత్రికలను ఆయన ద్వేషిస్తున్నాడు (మలాకీ 2:15, 16). దేవుడు దైవికమైన కుటుంబాలను కోరుకుంటున్నాడు, ఎందుకంటే అవి నీతివంతమైన సంతానాన్ని కలుగజేస్తాయి.

మన చుట్టూ ఉన్న లోకము, మనము చేస్తున్న దానికతీతముగా వ్యతిరేకమైన ప్రమాణాలను కలిగియున్నది. మన ఇరవై ఒకటవ శతాబ్దపు లోకములో కుటుంబాన్ని మరియు వివాహ వ్యవస్థను నాశనము చేయడానికి సమాలోచన చేసిన ఒక ప్రయత్నాన్ని మనము చూస్తున్నాము. క్రైస్తవులమైన మనము ఈ విషయములో ఏకత్వము కలిగి ముక్తకంతముతో బైబిలు సంబంధమైన కుటుంబ వ్యవస్థ పట్ల ప్రత్యేకమైన గౌరవ భావాన్ని కలిగియుండవలసియున్నది.

పవిత్రత మరియు విశ్వాసము ఒకని వివాహ ప్రమాణాలకు అత్యంత ప్రాముఖ్యమైనవి, సహోదరత్వానికి సంబంధించిన ప్రేమను కాపాడుకొనడానికి మరియు సమాజములో మంచితనము కొరకు బలమైన ప్రేరణను కలిగి ఉండడానికి అతి ముఖ్యమైనవి తప్పనిసరిగా ఈ ప్రమాణాలకు విశ్వాస్యతను కలిగి ఉండటము ఒక నాగరికత విజయానికి అవసరమైయున్నది. పవిత్రత వివాహబంధానికి అనుసంధానించబడియున్నది. **వివాహము అన్ని విషయములలో ఘనమైనది అనే ఆజ్ఞ తరచుగా అగౌరవపర్చబడుచున్న** విషయాలలో ఒకటైయున్నది. "కాబట్టి దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరుపరచకూడదు" అని యేసు చెప్పుట ద్వారా వివాహబంధాన్ని దృఢపరిచాడు (మత్తయి 19:6బి). ఎప్పుడైతే ఈ ఆజ్ఞకు అవిధేయులవ్వడము జరిగిందో, అప్పుడు ధారుణమైన పర్యవసానాలు ఉంటాయని నిర్దిష్టముగా చెప్పవచ్చును.

వివాహ ప్రమాణాలకు ఆటంకము కలుగ చేసేవారిని దేవుడు దోషులుగా తీర్పు తీరుస్తున్నాడు, కనుక మనమెన్నడు దానిని మర్చిపోకూడదు. ఎవరైతే దోషులుగా తీర్చబడ్డారో, వారిని దేవుడు శిక్షిస్తాడు (చూడు, సామెతలు 7:6-27). బైబిలు, కాలము చెల్లిపోయిన గ్రంథమని, మరియు దీనివలన ప్రజలకు జరిగేదేమి లేదని దేవునిని తిరస్కరించేవారు భావిస్తున్నారు. అట్టివారికి మనము క్రైస్తవ్యమును గూర్చిన రుజువులను అందించాలి, మరియు గతములోని వారితో బైబిలు ఏ విధముగా వ్యవహరిస్తూ వచ్చిందో, దేవుని మాట యొక్క విలువను మరియు ఆయన శాసనములను గురించి ప్రజలను ఒప్పించగలగాలి.

**వివాహ పానుపు నిష్కల్మషమైనదిగా ఉండవలెను,** అనేది మనకు తెలియజేస్తున్నదేమిటంటే, లైంగిక సంబంధాల కొరకు మాత్రమే అని భావించే సందర్భముగా వివాహమును అగౌరవపర్చినట్లయితే అది అపవిత్రమౌతుంది. ఈ నియమానికి విఘాతము కలిగిస్తున్నవారిని రచయిత రెండు రకాల పాపులుగా పేర్కొన్నాడు. మొదటిది **వ్యభిచారుల** వర్గమైయున్నది ("వేశ్యతో సాంగత్యము చేయువారు"; KJV). ఈ మాట *porneia* నుండి వచ్చినది. లైంగిక సంబంధమైనది, ఏకవచనమైయున్నది. ఇది పరిత్యజించడానికి వ్యతిరేకముగా తీర్పుతీర్చుచున్న చట్టమైయున్నది (మత్తయి 5:32; 19:9).

*Porneia* అనే మాటలో ఒక వ్యభిచారిగాని, ఒక అవినీతిపరుడైన ఏ వ్యక్తియైన గాని, అటువంటి పురుష సంయోగ లైంగిక ఆచరణ జరిగించేవారు ఇమిడియున్నారు. ఒక "పెద్ద మొత్తములో లైంగిక అవినీతిపరులను కలిగియుండి, చట్ట నిషిద్ధమైన పరిదులు కలిగియున్న సమాజములను కలుపుకొనుచున్నది."[7] "పురుష సంయోగ విధానాలు ఎన్నడను యేసు అనుమతించి ఖండిచలేదని" కచ్చితముగా చెప్పజాలదు. *Porneia* అనేది

అవివాహితుల మధ్య లేక ఒకే వివాహితుడు మరియు ఆతని యొక్క లేక ఆమె యొక్క జీవిత భాగస్వామికంటే మరేయితర వ్యక్తులతో లైంగిక సంబంధము కలిగియున్న అదే అక్రమ పద్ధతులకు వర్తిస్తున్నది. స్వలింగ సంపర్కుల కార్యములు ఈ పదము చేత శిక్షార్హముగా ఎంచబడుతున్నది.[8]

**వ్యభిచారులు** (*moichos*) అను మాట ఎవరైతే తమ వైవాహిక ప్రమాణాలకు భంగము కలిగిస్తారో అట్టివారిని సూచిస్తున్నది. వివాహ బంధములోని ఇద్దరు వ్యక్తులలో ఎవరైనా విశ్వాస ఘాతకమును కనపరిస్తే, దానిని వ్యభిచారము అని వివరిస్తున్నది. ఇక్కడ ఒక సహాయకరమైన వివరణ ఉన్నది: "సాధారణముగా, సకల వ్యభిచారము జారత్వము అని, కాని జారత్వము అంతా వ్యభిచారము కాదు అని చెప్పవచ్చును."[9]

4 వచనము "వివాహబంధమునకు సంబంధిచిన ఏ విధమైన ఉల్లంఘనకైనను వ్యతిరేకముగా ఒక సహజమైన హెచ్చరికనిచ్చుచున్నది. ఈ బంధాన్ని చులకనగా నిర్లక్ష్యము చేసేవారు మనుష్యులు విధించే తీర్పునుండి తప్పించుకొనవచ్చు, గాని పశ్చాత్తాపము పడినప్పటికిని, వారు దేవుని శిక్షను ఎన్నటికిని తప్పించుకొనలేరు."[10] 1 థెస్సలొనీకయులకు 4:1–8లో "కాబట్టి ఉపేక్షించువాడు మనుష్యుని ఉపేక్షింపడు గాని మీకు తన పరిశుద్ధాత్మను అనుగ్రహించిన దేవునినే ఉపేక్షించుచున్నాడు." ఈ అతిక్రమమునకు సంబంధిచిన అపరాధి అవుతాడని పౌలు బాహాటముగా తెలియజేసాడు. మనలో పరిశుద్ధాత్మ ఉన్నట్లయితే, "పరిశుద్ధముగా" జీవిస్తున్నాము అనేది విధాయకమైనది. అలా పరిశుద్ధముగా జీవిస్తుంటే ఏ విధమైన లైంగిక అక్రమమైన పరిస్థితి తొలగించబడుతూ ఉంటుది. క్రీస్తు వలన విమోచించబడిన ఒక్క వ్యక్తి దేహములోను మరియు ఆత్మలోను జారత్వము జరిగిస్తున్నట్లయితే, క్రీస్తు తన జీవితములో జరిగించిన గొప్ప కార్యమునకు విరుద్ధముగా అతడు నడుస్తున్నాడు (1 కొరింథీయులకు 6:15–20).

**దేవుడు తీర్పు తీర్చును** అని జ్ఞాపకం చేసుకొనుట ఈ పరిశుద్ధపరచబడుటకు గొప్ప ఉత్తేజమును కలిగిస్తుంది. ప్రతి పశ్చాత్తాప్తుడు కాని జారుడు లేక వ్యభిచారి దేవుని చేతిలో శ్రమననుభవించవలసి యున్నది! తీర్పుతీర్చుటకు ఒక దినమును నిర్ణయించియున్నాడు. అందుచేత, మారుమనస్సు పొందనివారి యెడల దేవుడు అలక్ష్యం చేయురని అందరు జ్ఞాపకం ఉంచుకొనవలెనని ఆజ్ఞాపించబడియున్నారు (అపొస్తలుల కార్యములు 17:30, 31). ఒక పాపి ఈ జీవిత కాలములో సంభవించే తీవ్రమైన పరిణామాలను తప్పించుకొనవచ్చునేమో గాని, దేవుడు మరణము సంభవించకముందు ఏ విషయాన్ని పరిష్కరించడు.

ఆ కాలములో సత్రములకు సంబంధిచిన అవినీతినిబట్టి, ఆతిథ్యమును గురించిన సంభాషణను వెంబడించడానికి ఇది ఒక సరియైన ఆదేశమైయున్నది. వివాహము వలెనే "పానుపు నిష్కళంకమైనది" గాను, పవిత్రముగాను, పరిశుద్ధముగాను, ఉండవలెను. ఒక వ్యక్తి మరొక అవిశ్వాసిని వివాహము చేసుకొనినప్పటికిని, దేవుడు వివాహమును పరిశుద్ధముగా ఎంచుతున్నాడు (1 కొరింథీయులకు 7:13, 14).

**వచనము 5.** అసలైన, క్రైస్తవ జీవితానికి సంబంధిచిన నాలుగు (మార్గదర్శకాలు) సూచనలను మనము సుదీర్ఘముగా ఆలోచన చేసియున్నాము. సంతృప్తికి సంబంధించిన సుగుణము 5 మరియు 6 వచనములలో ఐదవ సూచనగా ఇవ్వబడి యున్నది. అన్ని కాలాలలోను, అన్ని స్థలాలలోను ప్రజలు సమ్మతించి చేస్తున్న రెండు రకాలైన

పాపాలు ఉన్నాయి, అవి అక్రమ లైంగిక దురాశలు మరియు (వచనము 4) ధన వ్యామోహములైయున్నవి (వచనము 5ఎ).

భౌతికమైన సంపద మరియు లైంగిక సుఖము అనేవి లోకసంబంధులైన ప్రజలు కార్యక్రమాల పట్టికలో అత్యున్నతమైన ప్రాధాన్య స్థానమును కలిగియున్నవి. ఆ రెండు కూడా ఒక దానితో ఒకటి సరిగ్గాముడి వేయబడి ఉన్నా యిక్కడ, భౌతిక వాదము మరియు అవినీతి అనే ఈ రెండు అసంతృప్తి పరులకు సంబంధించిన పాపములైయున్నవి.

ఈ వాక్యము **ధనాపేక్షనుండి విడుదల పొంది**యుండటానికి ఇవ్వబడిన ఆజ్ఞతో ప్రారంభించబడుతున్నది. "ధనపేక్ష" (*aphilarguros*) అను గ్రీకు మాటనుండి వచ్చినది, క్రొత్తనింబంధలోని 1 తిమోతి 3:3 లో మాత్రమే మరిక్కడ వాడబండియున్నది. పౌలు "లోభత్వము"ను గురించి మాట్లాడినప్పుడు, న్యాయవిరుద్ధమైన లైంగిక వాంఛ లేక "ధనాపేక్షను"గాని చేర్చియుండవచ్చును.[11] రచయిత యిక్కడ వినియోగించినట్లే ఎఫెసీయులకు 5:3 లోని లైంగిక పాపమునుండి "ధనాపేక్షకు" మారాడు. సంపద మరియు సంతృప్తి అనువాటిని గురించిన బోధ 1 తిమోతి 6:6–10 వచనములతో పూర్తిగా ఏకీభవించున్నది.

అప్పు మరియు బూదం ఒకని జీవితములో అసంతృప్తికి దారి తీస్తున్నాయి. ఇవి రెండును అధికమైన దారిద్ర్యమునకు కారణమువుతున్నాయి. "ధనాపేక్ష" ఒకని జీవితములో ప్రధానమైన గురిగా ఉన్నప్పుడే అది స్పష్టమవుతుంది.

"ధనవ్యామోహమునుండి విడుదల పొందడము" మాత్రమే సంతృప్తిని సాధించడానికి ఏకైక మార్గము అవుతుంది. ధనము కొరకు ఆశపడుట మరియు లోభత్వము ఈ రెండును ఖండించబడినవి.[12] దేవునిని మరియు ధనమును సేవించుట అసాధ్యము అనే సంగతిని గురించి యేసు హెచ్చరించాడు (మత్తయి 6:24). ఆయన వినియోగించిన (*mamōnas*) మాట యొక్క ఆవిర్భావము అనిశ్చితమైనది. ఆ మాటకు అరమిక్ భాష రూపాంతరము "ధనము," "సంపదలు," "ఆస్తి," "భౌతికమైన వస్తువులు," లేక "లాభము"లని అర్థమిచ్చుచున్నది. వాస్తముగా ధనాపేక్ష సమస్త పాప కార్యములకు కారణ భూతమగుతున్నది (1 తిమోతి 6:10). భౌతిక వాదము ఆతృతను కలుగజేస్తున్నది (మత్తయి 6:26–33), ఆతురత సంతృప్తికి వ్యతిరేకమైనది. అది సహజమైయున్నది, తరువాత, సిరిని "mammon" (KJV) సేవించకూడదని యేసు చెప్పిన గద్దింపు చింతను ఆయన గూర్చి చేసిన ఉపదేశమును వెంబడించినది.

"మీరు ఏ విధమైన లాభమునకు ఎడమియ్యక జాగ్రతపడుడి; ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదు" అని యేసు హెచ్చరించియున్నాడు (లూకా 12:15). "అతడు కలిగియున్నది ఎంత?"[13] అని అర్థంచేసుకొన్నప్పుడు ఒక వ్యక్తి ఎంత "విలువగలవాడు" అని అడిగినప్పుడు దీనిని మనం మరచిపోతాము. అత్యాశ ఎన్నడును ఒక వ్యక్తిని సంతోషముగా ఉంచలేదు; అది అసంతృప్తికి వ్యత్తిరేకమైన దానిని కలుగజేస్తున్నది. ధనము కొరకు ప్రయాసపడుటయే ప్రాథమికమైన గురిగా జీవించువారు "నష్టములోను నాశములోను" ముంచివేయును అని పౌలు చెప్పియున్నారు (1 తిమోతి 6:9).

ప్రభువుకు ఎంత సమీపముగా ఉన్నాము మరియు మనము **మీకు కలిగినవాటితో తృప్తిపొంది యుండుడి** అనే విషయాలను గ్రహించడము వలన ధనాశను జయించడాన్ని

సంపూర్ణము చేసినవారమైయుంటాము. ప్రభువు మనలను పోషిస్తున్నాడు, మనకొరకు శ్రద్ధ కలిగియున్నాడు అని నమ్మియున్నప్పుడు, మన ఆర్థిక సహకారము కొరకు మనమెందుకు ఆందోళన చెందియుండాలి?

"సంతృప్తి" (*arkeō*) కలిగియుండటయనగా, "విఫలముకాని శక్తిని" కలిగి ఉండటయని అర్థమిచ్చుచున్నది, లేక ఒకడు తనకు ఉన్నదానితో "సంతృప్తిపొంది,"[14] అదే చాలినంత ఆధారము అనుకోడమని అర్థమిచ్చుచున్నది. ఫిలిప్పీయులకు 4:11లో పౌలు, ఈ నామవాచకమునకు సంబంధించి తెలుసుకోదగిన క్రియావాచకము, పరపథము "స్వంత" అనే దానికి "స్వయం సమృద్ధి" అని అర్థమిచ్చుచున్నదని తెలియజేసాడు. స్తోయికులు, మానవుడు తనంత తానుగా సమృద్ధిని కలిగి ఉండాలని భావించారు, కాని ఆ సమృద్ధి లేక చాలినంత అనేది క్రీస్తునందు మాత్రమే పొందగలము అనేది పౌలు యొక్క ఆలోచనయై యున్నది. అతడు ఈ సుగుణాన్ని ఎందుచేత కలిగి యున్నాడంటే, క్రీస్తు మీదనే తన భారమంతా ఉన్నది మరియు కేవలము తన స్వశక్తి చేత ఏమికాదు అని నమ్మాడు. "సంతృప్తి చెందియుండుట" అంటే కేవలము సృప్తిపొంది యున్నాము అనేదాని కంటే ఎక్కువగా ఉన్నదని అర్థమిచ్చుచున్నది, మన అవసరాలన్నీ తీరుస్తున్న దేవుని మీద ఆధారపడుట అని తెలియజేయుచున్నది. "... మొదట ఆయన నీతిని, రాజ్యమును వెదకుడి" అని మత్తయి 6:33ఎ లో ఉన్న మాటలు అత్యాసను, మరియు చింతను జయించడానికి మార్గమును సూచిస్తున్నాయి.

దేవుడు తనకు తానుగా ఏమి చెప్పియున్నాడో దాని ద్వారానే దైవికమైన సంతృప్తి దొరుకుతుంది.[15] **నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను**[16] అని రెండింతలు వ్యతిరేకార్థభావాలతో ఆయన ప్రకటన చేసాడు. "నేను ఎన్నడును కాదనువాడను కాను, నిన్ను ఎన్నడును విడువను, ఎన్నడును ఎడబాయను"[17] అను ఈ సుందర వాక్యము (వాఙ్మాలము) అక్షరార్థముగా చెప్పబడినది. "నేను కాను, నేను కాను, నేను నిన్ను అదోస్థితిలో విడిచిపెట్టను, నిన్ను దిక్కు మాలిన స్థితిలో విడిచిపెట్టను, నిన్ను నిరుపేదగా విడిపెట్టను, నిన్ను బాధలలోను, నిస్సహాయ స్థితిలోను విడువను, నిన్ను ఎడబాయను"[18] అని Kenneth Wuest ఈ అర్థవివరణ గావించాడు. ఈ వాక్యము తల్లి పిల్లల యెడల దేవుని యొక్క క్రియాశీలకమైన ప్రేమను గురించిన అనేకమైన అభయాలను ఇస్తున్నది. మనము కొన్ని సమయాలలో ఆయనను విడిచిపెడుతున్నప్పటికిని, మన పరలోకపు తండ్రి మనలను విడనాడుట లేదు.[19]

**వచనము 6.** ఇందుచేతనే మనము నమ్మకముతో చెప్పవచ్చును: **ప్రభువు నాకు సహాయుడు, నేను భయపడను, నరమాత్రుడు నాకేమి చేయగలడు?** ఈ వాక్యము యెహోషువ 1:5; ద్వితీయోపదేశకాండము 31:6; మరియు వాక్యమైన మెస్సీయను గురించిన ప్రవచనము అలాగే 1 దినవృత్తాంతములు 28:20 చూడు కీర్తనలు 118:6,[20] లనుండి తీసుకొనబడినది, అదే మాటలు మత్తయి 21:42లో క్రీస్తు చేత మరియు 1 పేతురు 4:10, 11లలో పేతురు చేత ఉల్లేఖించబడినది. అనగా క్రీస్తే ఈ మాటలు స్వయంగా చెప్పియున్నాడు అని అర్థమిచ్చుచున్నది; ఆయన ఆత్మ ప్రవక్తలయందున్నది (1 పేతురు 1:10, 11). క్రొత్త నిబంధనలో పాత నిబంధన లేఖనాలు తరుచుగా ఉల్లేఖించబడింది – హెబ్రీ రచనములో మాత్రమే కాక, పత్రికలన్నిటిలోను–క్రైస్తవుల పరిశుద్ధమైన మరియు

దైవికమైన జీవితాన్ని బలపరచే అవసరమైన విషయాలు వ్రాయబడియున్నాయి. మనము దాని నియమాలను తక్కువగా విలువ కట్టుకూడదు. మనము వాటియందు మాత్రమే విశ్వాసముంచి దేవుని మీద ఆధారపడి విశ్వాసముంచినట్లుయితే, మనము ధనాశను అధిగమించి మరియు తద్వార సంతృప్తి కలిగి ఉండటానికి నేర్చుకొందుము. పరిశుద్ధులు వారి యొక్క జీవితములో వారి పరిస్థితులను మెరగు పర్చుకోవడానికి ఏ ప్రయత్నము చేయకూడదని అర్థం కాదు లేక యితరులో తమ జీవితాలను అభివృద్ధిచేసుకొనేలా సహాయపడకూడదని అర్థం కాదు. ఏమైనపట్టికిని, మరీ అధికముగా మంచి కార్యములు చేయడము కొరకు ఎక్కువగా సంపాదించడానికి మనము కష్ట పడవలసి యున్నది (ఎఫెసీయులకు 4:28), కేవలము దాని కూడ బెట్టడానికే కాదు. ప్రతి వ్యక్తి ధనము పట్ల సంపదల పట్ల తన దృక్పథము ఏ విధముగా ఉన్నది అనే దానిని దేవుని ప్రామాణికతతో సరిపోల్చుకొని తనంతట తానుగా తీర్పు తీర్చుకొనవలసియున్నది. భౌతికమైన విషయాలను గురించిన ప్రాకులాట దిక్కుమాలిన స్థితిలో విడిచిపెట్టబడే పరిస్థితిని గురించినంత ఒక భయాన్ని కలిగిస్తుంది, అది దేవునియందలి కలిగియున్న విశ్వాస రాహిత్యాన్ని సూచిస్తుంది.[21]

6వ వచనములో దేవుడు మన “సహాయకుడు” (*boēthos*) అని పిలువబడ్డాడు కాని 2:18లో యేసు ప్రధానయాజకుడుగా మన “సహాయకుడుగా” చూడగలము. సెప్టూజెంట్‌లో (కీర్తనలు 118:6, 7) ఎత్తి వ్రాయబడిన “ప్రభువు” అను నామము మన తండ్రియైన దేవునిని ఉద్దేశించినది, కాని హెబ్రీ పత్రికలో *kurios* అను పదము వాడబడినది. సాధారణముగా ఆ పదము క్రొత్త నింబంధనలో క్రీస్తును తెలియజేస్తూ వాడబడినది. యూదులు, హెబ్రీ పాతనిబంధనను చదవడములో, *'adonay* (ప్రభువు) అనే మాటను *YHWH*, (“Yahweh”) “యెహోవా”కు బదులుగా వాడటము జరిగినది. దేవుని నామమును ఎన్నడును వ్యర్థముగా ఉచ్ఛరించకుండునట్లు Masoretes తదనంత కాలములో *'ᵃdonay* నామవాచకాన్ని “Yahweh” పేరులోనికి అచ్చు ఒత్తులు జొప్పించారు. వారు దేవుని గొప్ప నామమును బహిరంగముగా పలకడానికి ధైర్యము చేయలేక పోయారు, కాని దాని స్థానములో “ప్రభువు” అనే మాటను వినియోగించారు. ఆ దైవికమైన నామము పట్ల వారికున్న భక్తి ప్రపత్తులు అటువంటివి.

అటువంటి ఒక సహాయకునితో, మనుష్యుడు మనకు ఏమిచేయగలడు? వాస్తవానికి, మనుష్యుడు మనకొరకు అనేక కార్యములు చేయవచ్చును. మనము అపహాస్యము, దూషణ, ఎత్తిపొడుపులు, కఠినమైన మాటలు, లేక భౌతికమైన నిందలుకు బాధితులమవ్వవచ్చును; చివరకు గతములో కొందరు హతసాక్షులైనట్లు మనము కూడా అలాగే అవ్వవచ్చును. ఏమైనప్పట్టికి, ఆ యొక్క నిందలలో ఏది కూడా దేవుని యొక్క అత్యున్నతమైన మంచితనములో క్రైస్తవునికున్న విశ్వాసాన్ని జయించగలగలేవు లేక ఆయన ప్రజలను మహిమకు తీసుకొని వచ్చుటకు చేసిన ఆయన వాగ్దానమును భంగపర్చలేవు (2:10). “దేవుడు తన ప్రజలను ఇతరులచేతులలో శ్రమ పొందకుండా వారిని మినహాయించ లేదు, కాని శ్రమల ద్వారా వారిని నిత్యజీవమునకు తెచ్చును (2:10; 5:7–10).”[22]

మనము విడిచిపెట్టబడియున్నామని భావించినప్పటికిని, మన ఎన్నడును విడిచిపెట్టబడలేదు. మన దేవుడు మనలను ఎల్లప్పుడు కనిపెట్టుచునే ఉన్నాడు, అయినప్పటికిని భౌతిక శ్రమలనుండి మనలను కాపాడుటకు ఆయన వాగ్దానము

చేసియుండలేదు (మత్తయి 4:6; చూడు కీర్తనలు 91:11, 12), కాని సిలువ మీద మరణించుటకు అప్పటికింకా సమయము వచ్చియున్నది. ఆత్మీయ శ్రమనుండి మనలను కాపాడుటకు ప్రభు వాగ్దానము చేసియున్నాడు. మన విధేయతతో కూడిన విశ్వాసాన్ని ఎంత కాలము వరకు మనము కాపాడుకుంటామో అంతవరకు దేవుని ప్రేమనుండి మనలను ఏదియుకూడా ఎడబాపదు (రోమీయులకు 8:35-39).

క్రీస్తులోనికి మార్పు చెందిన కొందరు యూదులు విశ్వాసములో బలహీనులైయున్నారు, మరియు దేవునిని విడిచిపెట్టడానికి వత్తిడిచేయబడినారు. శోధనలకు లోబడిపోయే అంచున వారు నిలబడి ఉండినట్లయితే, వారికి ఆదరణతో కూడిన నమ్మిక అవసరమై యున్నది. అలాగే మనకు కూడా. వారివలెనే, కీర్తనకారునిచేత ప్రదర్శింపబడిన విశ్వాసమువంటిది మనము కూడా సాధించడానికి ప్రయాస పడాల్సిన వారమైయున్నాము.

## పూర్వపు నాయకులను మరియు మన ప్రధాన యాజకుని జ్ఞప్తికి తెచ్చుకొనుట (13:7-16)

**13:7**

**7మీకు దేవుని వాక్యము బోధించి, మీపైని నాయకులుగా ఉన్నవారిని జ్ఞాపకము చేసుకొని, వారి ప్రవర్తన ఫలమును శ్రద్ధగా తలంచుకొనుచు, వారి విశ్వాసమును అనుసరించుడి.**

**వచనము 7.** క్రైస్తవుడు కలిగి ఉండవలనసిన గుణలక్షణమును ఆరవది మరియు చివరిదిగా ఇవ్వబడియున్నది. వారి ముందు ఉంచబడిన మూడు ఆదేశాలను పాటిస్తూ నాయకులను అనుసరిస్తూ వారిని గౌరవించాలని రచయిత తన పాఠకులను ప్రేరేపిస్తున్నాడు.

ఇక్కడ వివరించబడిన పాఠకులు లోభులైన అసంతృప్తిపరులుకారు. వారి జీవితాలు హెబ్రీయులకు మంచి మాదరికరమైన విశ్వాసమునకు దృష్టాంతములుగా ఉన్నాయి. వారి **ప్రవర్తన ఫలమును శ్రద్ధగా** తలంచినప్పుడు, ఈ రచనా కాలానికి వారు మరణించియున్నారని సూచిస్తుంది. వారు పరలోక వారసులైయున్నట్టు వారు ఒక బయలుపాటును పొందికొని యుండటముగాని, లేక వారి జీవితాల నుండి వారి నిత్యత్వపు గమ్యము విశదమవుతుంది. మిగిలియున్న క్రైస్తవులు వారిని **జ్ఞాపకము చేసుకొనినవలసిన** వారైయున్నారు, లేక "వారిని జ్ఞాపకం చేసుకొంటూ" ఉండాలి (గ్రీకు కాలాం యొక్క అవసరతను), వారి ముందున్న నాయకుల ప్రవర్తనను మనస్కరించాలని సూచిస్తుంది. అటువంటి క్రియా వాచకము 2 తిమోతి 2:8లో పౌలు వ్రాయబడిన వచనములో వినియోగించబడినది, "యేసు క్రీస్తును జ్ఞాపకము చేసుకొనుడి" అని అక్కడ ఆజ్ఞ ఇవ్వబడియున్నది. అదే విధముగా ఎవరి గుణలక్షణాలు మనము అనుకరించడానికి ప్రయత్నము చేయాలో ఆ విశ్వాసులైన సహోదరి సహోదరులకు సంబంధిచిన జ్ఞాపకాలను మనము భద్రపర్చుకొనవలసినవారమైయున్నాము.

**అనుసరించుడి** (*hēgeomai,* "నడిపించుటకు" లేక "అధికారముతో ఆజ్ఞాపించుటకు") అను పదానికి సంబంధిచిన పద రూపాలు మూడు సార్లు ఈ అధ్యాయములో ఉపయోగించబడ్డాయి (చూడు వచనములు 17, 24). ఇది యొక

సాధారణమైన పదమైయుండి, అది ఏ కార్యాలమునుగాని లేక ఒక రకమైన నాయకులను గాని నిర్దిష్టముగా తెలియజేయుట అసాధ్యమని చెప్పుచున్నది. అదే మూలమునుండివచ్చిన పదాలు "నాయకులు" మరియు "పాలకుడు" (మత్తయి 2:6) మరియు "అధిపతి" (అపొస్తలుల కార్యములు 7:10) అని అనువదించబడినాయి. కాబట్టి *hēgeomai* మాదిరిగా నడిపిస్తూ ఉన్న ఒకనికన్న బలమైన ప్రేరణను వివరిస్తున్నది.

అపొస్తలులకు అనుబంధముగా, 7వ వచనము **మీకు దేవుని వాక్యము బోధించియున్న** సువార్తికులకు కూడ వర్తింపజేయవచ్చును. బోధించడము ఒక బాధ్యతగా తిమోతికి అప్పగింపబడియున్నది, మరియు "సువార్తికుని పని" చేయడమే అతని విధియైయున్నది (2 తిమోతి 4:2, 5). పెద్దలు "బోధించుట మరియు ఉపదేశించుట"లోను శ్రమపడుతుండుటవలన వీరితో కలిపియుండవచ్చును (1 తిమోతి 5:17). "వాక్యము" సువార్త సందేశానికి సంబంధించిన దానంతటిని కలిపి తెలియజేయుచున్నది.

ఈ హెచ్చరికలు పొందిన గ్రహీతలు దేవుని చేత నియమింపబడిన సంఘ నాయకులకు గాని బహుశా అప్పటికి సంబంధించిన వార్నిగాని సరియైన విధానములో గౌరవిస్తూ ఉండకపోవచ్చును. అధికారాన్ని గౌరవించకపోవడం ఒక తీవ్రమైన పాపమైయున్నది. ఈ హెబ్రీయులు అనవసరముగా వారి నాయకులకు వ్యతిరేకముగా సణుగుకొనుచు ఉండియుండరు కాని వారు విశ్వాసమునుండి దూరముగా కొట్టుకొని పోతున్నారు (2:1-4). ఏ మార్గములోనైనా గాని, వారి ప్రవర్తన వారిని మరణ ప్రమాదపు అంచున ఉంచినది. ఈలాగు జ్ఞాపకం చేయడం అవసరమైయున్నది.

17 మరియు 24 వచనాలు హెబ్రీ పత్రిక వ్రాయబడుచున్నప్పటి సమయానికి బ్రతికయున్న నాయకులను సూచిస్తుంది. 7వ వచనము బహుశా అపొస్తలులను, పెద్దలను మరియు బహుశా అపొస్తలుల కార్యములు 8:1-4లో సంభవించిన శ్రమలలో యెరూషలేములో మిగిలియున్న మరికొందరిని సూచిస్తున్నది. చాలమంది సంఘ సభ్యులు చెదరి పోయినప్పుడు వారు అక్కడనే నిలిచియున్నారు. ఆ విధముగా పౌలు మార్పు చెందేనాటికి, పరిస్థితులు చక్కబడి నెమ్మదిగావున్నది, గనుక పౌలు తిరిగి రావడానికి యెరూషలేములో సంఘము నిలిచివున్నది (అపొస్తలుల కార్యములు 9:31). హేబెలు జీవితం ఇంకా మాట్లాడుతున్నట్టుగానే వారి జీవితం కూడ నిలకడతో కూడిన విశ్వాసము గూర్చి స్పష్టముగా మాట్లాడుతుంది (హెబ్రీయులకు 11:4).

ఈ తొలి సంఘ నాయకుల ద్వారా మొదటిగా వాక్యము స్థిరపరచబడియున్నది (2:3), మరియు వారు మరణమువరకు నమ్మకముగా ఉన్నారు.[23] మరణం తరువాత పొందబోవు అర్థాలంకారమైన "వారి ప్రవర్తన ఫలమును" మరియు వారి విశ్వాస స్వభావమును చదువరులకు జ్ఞాపకం చేయబడినది. **ఆలోచనచేయుట** అను మాటకు "పైపైన పరీక్షించుట అనుదానికి సరియైన వ్యతిరేకార్థమైయున్నది."[24] ఏ విధమైన ఈ మాదిరికరమైన నాయకులు జీవించియున్నారు మరియు ఆ విధమైన జీవితం వలన వారికి నిత్యత్వములో ఏమి దొరకుతుంది అనే దాని గురించి సహోదరులు జాగ్రతగా ఆలోచింపవలసినవారై యున్నారు. "ఫలితము," "ఉత్పత్తి," లేక "అంతిమము" అనువాటికొరకైన (*ekbasis*) మాట 1 కొరింథీయులకు 10:13లో క్రొత్త నిబంధనలో ఎక్కడ దొరకనంతగా అర్థవంతముగా లభించుచున్నది, దాని అర్థము "తప్పించుకొను మార్గము" లేక "మార్గము బైటకు" అని

అనువదించబడినది. జీవితములోని ప్రతి సంఘటనను అదుపులో నియంత్రించు కొనుటకు మనము దేవుని మార్గము కొరకు ఎదురు చూడాలి. 13:7కు సంబంధిచిన సందర్భము విశ్వాస సహితమైన జీవితము యొక్క అంతిమ ఫలితము వైపు *ekbasis* సూచిస్తున్నది.

మరణము వరకు విశ్వాసపరులుగా ఉన్న ఆదిమ నాయకులను గురించి మనము ఆలోచిస్తునప్పుడు వారి ఆత్మకు సంబంధించినదేదో మనతో జాగుచేస్తున్నది మరియు మనలను శ్రేష్ఠమైన క్రైస్తవులుగా చేస్తున్నది. లేఖనములలోని గొప్ప విశ్వాసులైన నాయకులను గురించి చదవడానికి మరియు తెలుసుకొనడానికిని ఇది మంచి కారణముగానున్నది. విశ్వాసపరులు మరియు దైవ జనులను వ్యక్తిగతముగా తెలిసుకొనివారిని జ్ఞాపకముంచుకొనుట, కేవలము వారిని గురించి చదివియుండడము మరియు ఇతరుల ద్వారా వారిని గురించి వినడముకన్న గొప్ప ప్రభావాన్ని మన మీద చూపిస్తుంది.

ఇక్కడ చెప్పబడియున్న నాయకులు వారి ప్రారంభ విశ్వాసాన్ని గట్టిగా చేపట్టియున్నారు; వారు అంతమువరకు స్థిరముగా నిలబడి యున్నారు (3:14). హెబ్రీయులు వారి **విశ్వాసమును అనుకరించుటకు** బోధించబడియున్నారు. "అనుకరించు" (*mimeomai* నుండి వచ్చిన) పదము "అనుకరించువారు" అను పదమునకు సంబంధముగలదైయున్నది, అది 1 కొరింథీయులకు 11:1లో పౌలు ద్వారా ఉపయోగింపబడిన్నది. దానినుండి, సిద్ధముగా ఒకడు చూడవచ్చును, "అనుకరించు," "మౌఖిక అభినయము" మరియు "అనుకరణ" లాంటి అనేకమైన ఆంగ్ల పదాలు మనము కలిగియున్నాము.

"వారి విశ్వాసమును అనుకరించు" అనేది ఏమి అర్థాన్ని తెలియజేస్తున్నది? బహుశా, రచయిత ఈ నాయకులు క్రీస్తు బోధకు సామరస్యంగా ఎలా జీవించి చనిపోయారో, దానికి సంబంధించిన వివరాలను తలంచుకొని ఆదరించబడటానికి క్రైస్తవులను ప్రోత్సహిస్తున్నాడు. విశ్వసించవలసిన సిద్ధాంతము/ఉపదేశము ఎఫెసీయులకు సంబంధించిన 4:5లోని "ఒక్కటే విశ్వాసము"నకు సంబంధించిన వారి అనుదిన కార్యక్రమాలు మరియు వారి ఆరాధన పద్ధతుల విషయములో వారికి ఏ విధమైన సంశయము లేదు.[25] క్రైస్తవులందరు అనుసరించడానికి ఇది ఒక మంచి మాదరియైయున్నది.

అనుకరించుట అనేది అత్యున్నతమైన అభినందనకు సంబంధించిన విధానముగా చెప్పబడియున్నది. ఒక యౌవ్వనస్థుడైన బోధకుడుగా, నేను గౌరవించే ప్రాముఖ్యమైన సహోదరులైనవారిని అనుకరించడానికి ప్రయత్నము చేసాను. క్రమముగా వారి ప్రసంగ శైలికి సంబంధిచిన కొన్నిటిని నా స్వంతము చేసుకొని నేను వాటితో ఏకమైపోయాను. క్రీస్తును పోలి అనుసరించుట మన ప్రభువుకు మనమివ్వగలిగే అత్యున్నతమైన గౌరవమైయున్నది (1 కొరింథీయులకు 11:1).

## 13:8-16

**8యేసు క్రీస్తు నిన్న, నేడు, ఒక్క టే రీతిగా ఉన్నాడు; అవును యుగయుగములకును ఒక్కటే రీతిగా ఉండును. 9నానా విధములైన అన్య బోధలచేత త్రిప్పబడకుడి. భోజనపదార్థములనుబట్టి కాక, కృపను బట్టియే హృదయము స్థిరపరచుకొనుట మంచిది; భోజనములనుబట్టి ప్రవర్తించినవారికి ఏమియు ప్రయోజనము కలుగలేదు. 10మనకొక బలిపీఠమున్నది; దాని సంబంధమైనవాటిని తినుటకు గుడారములో సేవచేయువారికి అధికారములేదు.**

**[11]వేటిరక్తము పాపపరిహారార్థముగా పరిశుద్ధస్థలములోనికి ప్రధానయాజకుని చేత తేబడునో, ఆ జంతువుల కళేబరములు శిబిరమునకు వెలుపట దహింపబడును.[12]కావున యేసు కూడ తన స్వరక్తము చేత ప్రజలను పరిశుద్ధపరచుటకై గవిని వెలుపట శ్రమపొందెను. [13]కాబట్టి మనమాయననిందను భరించుచు శిబిరము వెలుపలికి ఆయన యొద్దకు వెళ్లుదము. [14]నిలువరమైన పట్టణము మనకిక్కడ లేదు గాని, ఉండబోవుచున్నదాని కోసము ఎదురుచూచు చున్నాము. [15]కాబట్టి ఆయనద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు, జిహ్వాఫలము అర్పించుదము. [16]ఉపకారమును ధర్మమును చేయ మరచిపోకుడి, అట్టి యాగములు దేవునికిష్టమైనవి.**

**వచనము 8.** బహుశా, హెబ్రీ పత్రిక అంతటిలో ఈ వచనము బహు శ్రేష్ఠమైన రీతిలో ప్రాచుర్యము పొందినది: **యేసు క్రీస్తు నిన్న, నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు.** తరాలవెంబడి పేరుగాంచిన పూర్వపు నాయకులు మరణించియున్నారు, కాని ఒకాయని ఇంకా జీవించియే యున్నాడు గనుక వారు యింక ఎన్నడూ చేయలేనంతగా ఆయన మనకు సేవచేయుచున్నారు మరియు సహయము చేయుచున్నారు. "నీవు ఏకరీతిగా నుండువాడువు, నీ సంవత్సరములకు అంతము లేదు" అను కీర్తనలు 102:27 లేఖనముతో హెబ్రీయులకు 1:12 వచనములోని మాటలు అన్వయించబడుచున్నావి.

పాత్త నిబంధన దేవుని గురించి ఇలాగు ప్రదిపాదిస్తుంది: "యెహోవానగు నేనే, నేను మొదటివాడను మరియు కడవరివారితోను ఉండువాడను" (యెషయా 41:4; 44:6 చూడు). ఇక్కడ హెబ్రీ పత్రికలో అదే పదజాలము క్రీస్తుకు అన్వయించబడియున్నది. "మొదటి వాడును కడపటివాడును" (ప్రకటన 1:17) అను మాటలు క్రీస్తును గురించి వాడటములో ఆశ్చర్యపడవలసిన అవసరము లేదు. ఆయన మనపక్షమున విజ్ఞాపన చేయుటకు నిరంతరము జీవించుచున్నాడు (హెబ్రీయులకు 7:25). ఆయన నిత్య స్వభావ లక్షణము ఆయన దైవత్వమును తెలియజేయుచున్నది.

యేసు భూమి మీద ఉన్నప్పుడు తాత్కాలికముగా ఒక తక్కువ స్థానానికి తనంతట తానే తగ్గించుకున్నాడు (ఫిలిప్పీయులకు 2:6-8); కాని ఇప్పుడు ఆయన పరలోకములో "అత్యున్నతమైన రీతిలో హెచ్చింపబడియున్నాడు." ఆయన కాలాలలో ఒకే విధమైన హోదా కలిగియుండనప్పటికి, నిరంతరము ఒకే విధమైన వ్యక్తిత్వముగల వాడుగా ఉన్నాడు. ఆయన నరావతారమెత్తిన స్థితి, ఆయన పరలోకములో కలిగియున్న పాత్రకు తదనుగుణమైన రీతిలో తక్కువైన స్థానమును కలిగియున్నది. ఆయన ఒకప్పుడు పరలోకములో "ధనవంతుడైయున్నాడు"; కాని ఆయన దానినంతటిని విడిచిపెట్టి, వాస్తవముగా మన నిమిత్తము, అనగా మానవాళితో శ్రమననుభవించడానికి మరియు మన బాధలో పాలుపొందడానికి దరిద్రుయ్యాడు (2 కొరింథీయులకు 8:9). ఇప్పుడు ఆయన పరలోకములో "మన మనిషిగా" ఉన్నాడు.[26] ఆయన భూమి మీద ఉన్నప్పుడు జ్ఞానములో పరిమితి చేయబడియున్నాడు, పరలోకములో ఉన్న తండ్రి, తన రెండవరాకడ కొరకు ఏ సమయాన్ని నిర్ణయించాడో, ఆ సమయము ఆయనకు తెలియదు (మత్తయి 24:36; మార్కు 13:32).[27]

**వచనము 9.** 8 మరియు 9 వచనములను కలిపినయెడల వాటి భావాన్ని

మనము అర్థము చేసుకొనినట్లయితే, మనము ఒకే విధమైన బోధను లేక ఉపదేశమును అనుసరించాలని తెలియజేయుచున్నది, మరియు నానా విధములైన క్రొత్త బోధల చేత త్రిప్పబడ కూడదని హెచ్చరిస్తున్నది. యేసు బోధయందు మరియ ఉద్దేశమునందు ఒకే రీతిగా నిలిచియున్నాడు. సరిగా వాఖ్యానించిన, క్రీస్తును గూర్చిన మన బోధ ఒకే రీతిగా ఉండాలి. ఆయన తన యొక్క వాక్య సత్యమునుండి ఊగిసలాడని వాడైయున్నాడు, లేక దానిని అనుసరించుటనుండి మనము కదలనివారుగా ఉండవలసి యున్నది (1 కొరింథీయులకు 15:58). 9 వచనములో ఇవ్వబడిన గద్దింపు 8 వచనములులోని ప్రతిపాదనకు సహజమైన అనుసరణమైయున్నది.

క్రైస్తవ చరిత్రలో ప్రారంభ దినాలలో కూడా, **నానా విధములైన అన్య బోధలచేత** సమస్య ఉన్నది. అందువలన "గాలికి కొట్టుకొని పోవునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు, ఇటు అటు కొట్టుకొని పోవుచూ, అలలచేత ఎగుర గొట్ట బడినవారమైనట్లుండక" (ఎఫెసీయులకు 4:14).[28] "అన్య" అనే మాట *xenos* నుండి అనువదించబడినది, ఇది "పరాయి" (అన్య) అని అర్థమిచ్చుచున్నది. మనము సువార్తకు "అన్యమైన" ప్రతి విషయాన్ని తిరస్కరించవలసిన వారమైయున్నాము. ఎందుచేతనంటే, క్రీస్తు ఒకే రీతిగా ఉన్నాడు హెబ్రీ క్రైస్తవులు దేవుని కృపనుండి మరియు ఆయన మానవాళిని ఏ విధముగా విమోచించుచున్నాడో దానికి సంబంధించిన ఉపదేశమునుండి వారి మనస్సులను త్రిప్పకూడదు. "క్రీస్తుబోధ" ఒక్కటి మాత్రమే ఉన్నది, మరియు పాపమునుండి విడుదల పొందడానికి దానికి మాత్రమే లోబడియుండాలి (రోమీయులకు 6:17, 18).[29]

దేవుని ఆజ్ఞలు ఏ విధముగా మార్పు చెందియున్నా దానితో నిమిత్తములేకుండా యేసు మారని వాడైయున్నాడు. కొన్ని **భోజనపదార్థములను** తినవచ్చునని, మరికొన్నిటిని తినకూడదని ధర్మశాస్త్రము ఆదేశములు ఇచ్చియున్నది. ఈ ఆజ్ఞలకు సంబంధించిన విధేయతలో కూడిన ఆచరణను పాటించిన వ్యక్తి "పవిత్రుడు"గా ఎంచబడి అంగీకరించబడతాడు. ఆ విధులను నిర్లక్ష్యపట్టినవాడు "అపవిత్రుడు"గా ఎంచబడతాడు. ఆ శాసనములు ఎన్నడును వర్తించవు. అన్యజనులకు కూడా ప్రత్యేకమైన ఆహార నియమాలను ఉన్నాయి.[30] ఏమైనప్పటికి, మార్కు 7:19లో యేసు సమస్త ఆహార పదార్థములు పవిత్రమైనవని తెలియజేసియున్నాడు. కొన్నిరకాలైన ఆహార పదార్థములను తినడము లేక తినకపోవడమును గురించిన పూర్తినియమాలు పాటించడము అనేది మనలను శ్రేష్ఠమైన క్రైస్తవులుగా చేయలేదు. అయినప్పటికిని ప్రభువు ఏక రీతిగా ఉన్నాడు, ఆయన కట్టడలు మార్చబడతాయి. అనగా క్రొత్త నిబంధన క్రిందవున్న ఆయన ఆజ్ఞలు మార్చబడతాయని అని దీని అర్థము కాదు. ఒక స్థానిక సంఘము చీట్లు వేయడము ద్వారా బైబిలు సూత్రాలను మరియు నిర్దేశాలను మార్పు చేసేటువంటి హక్కు లేదు.

"నానా విధములైన అన్నబోధలు" ఏమిటి అనేది ప్రత్యేకించి చెప్పబడలేదు. ఏమైనప్పటికీ, యూదా మతావలంభికులకు దురుద్దేశ పూర్వకముగా ఈ ఉపదేశమును అత్యవసరముగా కలిగియున్నారని మనకు తెలియుచున్నది. వారు, అన్యులైన క్రైస్తవులను సున్నతి పొందాలని, అంతేగాకుండా నిర్దేశింపబడిన ఆహారము మాత్రమే భుజించాలని బలవంతపెట్టడానికి ప్రయత్నిస్తూ ఉన్నారు (గలతీయులకు 5:2–6). భోజనము పానమునకు సంబంధించిన చట్టములలో నిజమైన దేవుని రాజ్య స్వభావము లేదు (రోమీయులకు

14:17; 1 కొరింథీయులకు 8:8).

ఆహార నియమాలను బట్టి కాక, దేవుని **కృప** చేత **మనము బలపరచబడియున్నాము.** "ఆహారము" కన్నా "కృప" మన ఆత్మీయ స్థాయిని మెరుగుపరుస్తుంది. క్రీస్తు సువార్త విషయాల కన్నా ఎక్కువగా ధర్మాశాస్త్ర సంబంధమైన విషయాలకు ప్రాముఖ్యతను నివ్వడము అనేది "నిన్న, నేడు ఏకరీతిగా ఉన్నవాడైన" యేసు క్రీస్తు యొక్క ప్రాముఖ్యతను క్షీణింపజేస్తుంది. ధర్మశాస్త్ర సంబంధమైన కొన్ని వివరణలు ఇప్పుడు అప్రధానమైయున్నవి, ఎందు చేతనంటే, అవి క్రొత్త నిబంధన చేత బంధింపబడి యుండలేదు.

9వ వచనములోని "కృప" అనే మాట దేవుని చేత ఇవ్వబడిన సత్యోపదేశమునకు విశాల దృక్పథముతో సూచించవలసియున్నది. "కృప చేతనే బలవంతులమైయున్నాము" అనేది అబద్ధ బోధనుండి మనలను దూరముగా ఉంచడానికి ఉపయోగపడుతుంది. హెబ్రీయుల పూర్వీకులు; దేవుని "మాట"ను వినకపోవుట వలన తమ హృదయాలను కఠిన పర్చుకున్నారు (కీర్తనలు 95:7-9; హెబ్రీయులకు 3:7-11, 15; 4:7), కాని వారి సంతానము, ఆయన వాక్యము ద్వారా దేవుని "మాట" యందు లక్ష్యముంచినట్లయితే "కృపచేతనే వారు బలపరచ బడగలిగి యుంటారు." తీతు 2:11, 12, "సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమై మనము భక్తిహీనతను, ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి, శుభ ప్రధమైన నిరీక్షణ నిమిత్తము ... క్రీస్తు మహిమ యొక్క ప్రత్యక్షత కొరకు ఎదురు చూచుచూ, లోకములో స్వస్థ బుద్ధితోను, నీతితోను, భక్తితోను బ్రతుకుచుండ వలెనని *బోధించుచున్నది*" అని మనకు తెలియజేయుచున్నది (వత్తి పలికినది చేర్చబడినది). మనము ఉపదేశించడానికి కృప సత్యమైయున్నది. "కృపవలననే రక్షణ" అనేది అర్థము చేసుకోవడము క్రైస్తవ జీవితానికి ప్రప్రథమైన విషయమైయున్నది; మనమేది తినుచున్నామో లేక తినుటకు మనమేది విసర్జిస్తున్నామో దానివలన మనము రక్షణను సంపాదించుకొనలేము.

అప్రఖ్యాతిని వెతకకుండ లేక మనుష్యలకు కనబడవలెనని ఉపవాసముచేయక, మత్తయి 6:16-18లోని స్ఫూర్తితో చేయు ఉపవాసం మంచిది మరియ ఆరోగ్యకరమైనది. అనారోగ్యముతో ఉన్నా ప్రజలు ఉపవాసము చేయరాదు. యిందు వలనే క్రొత్త నిబంధన ఉపవాసమును గూర్చి ఎక్కడును తప్పనిసరిగా పాటించవలెనని ఆజ్ఞాపించలేదు. ఒక ప్రత్యేకమైన ఆత్మీయ అవసరత కొరకు ఉపవాసం చేయడం ప్రయోజనకరముగా ఉంటుంది, కాని అది ఒక స్వచ్ఛందమైన ఆచరణయై ఉండవలెను.

**వచనము 10.** బహుశా, యూదులైన క్రైస్తవులు బలులర్పించే విషయములో పాల్గొనే హక్కును కొల్పోయినారు. ఇది యేసు మస్సీయ అని విశ్వాసించడానికి వచ్చిన యాజకుల పై ప్రభావితము చేసింది (అపొస్తలుల కార్యములు 6:7). వారు వదిలివేయబడ్డారని భావించేదానికి బదులుగా, ప్రభువు బల్లలోనిది **తినుటకు అధికారములేని** లేక ఆయన రక్తము వలన అనుగ్రహించు ఆశీర్వాదములను పొందలేని అవిశ్వాసులైన యూదుల కొరకు హెబ్రీ క్రైస్తవులైనవారు కనికరమును కలిగియున్నారు.

"మనకొక బలి పీఠమున్నది, అది యూదామతములోని దేనికన్నా ఉన్నతమైనది, కాని ప్రతి యొక్కడు దానిలో పాలుపొందడానికి అవకాశములేదు" అని 10 వచనములోని ప్రతిపాదన తెలియజేస్తున్నది. **బలిపీఠమనగా** ఏమిటి? 15 వచనము అది ఆత్మసంబంధమైనదని వివరించ్చుచున్నది. "బలిపీఠము"

క్రీస్తుని (లేక ఆయన బలిని) ప్రతినిధీకరిస్తున్నది. ఆయననుండి నిజమైన సంరక్షణకు[31] సంబంధించిన ఆశీర్వాదమును మనము పొందుచున్నాము. క్రీస్తు బలిలో పాలుపొంపులు పొందుట క్రీస్తుతో పాలుపొంపులు పొందుటయే.[32] "శరీర ప్రకారమైన ఇశ్రాయేలును చూడుడి. బలి అర్పించినవాటిని తినువారు బలిపీఠముతో పాలివారుకారా?" అని పౌలు (1 కొరింథీయులకు 10:18) ప్రకటనచేస్తున్నాడు. "బలిపీఠమునొద్ద కనిపెట్టుకొని యుండువారు బలిపీఠముతో పాలివారైయున్నారు" అని 1 కొరింథీయులకు 9:13లో అతడు చెప్పుచున్నాడు.

ప్రతివారపు మొదటి దినమున సహవాస భోజనములో క్రీస్తు మరణమును జ్ఞాపకం చేసుకొనుటు తరచుగా క్రీస్తుని ఆరాధిస్తూ ఉంటాం.[33] అందులో పాల్గొనునప్పుడు నిర్లక్షముతో కాక లేక ఏప్పుడో ఒకప్పుడు కాక ఆరాధనలో ముఖ్యమైన కార్యమని ఎంచి శ్రద్ధతో పాల్గొనవలను. యాజకులు జంతు బలులను బుజించారు; అలాగే దేవుని బలిపీఠము మీద అర్పించిన క్రీస్తు బలివలన కలుగు ప్రయోజనములలో పాలుపొందుటకు క్రీస్తులో పాలుపొందవలెను. యూదా మతములో ఉన్నవారు మరియు రక్షణ కొరకు ధర్మాశాస్త్ర సంబంధమైన ఆచారాలపై ఆధారపడినవారికి ఈ శ్రేష్ఠమైన బలిపీఠముపై హక్కులేదు లేక క్రైస్తవ్యం యొక్క మేలులను పొందలేరు. యూదులు ఆశీర్వదింపబడుటకు తమ సమాజము (ప్రత్యేక్ష గుడారం లేక దేవాలయం) యొద్దకు వచ్చినట్లుగానే క్రైస్తవులు క్రీస్తు యొక్క మేలును పొందుటకు సమాజముగా కూడుకొనవలెను.

పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన మధ్య ఉన్నా వ్యత్యాసము ఇక్కడ కొనసాగుతుంది. పాతనిబంధనలోని బలులను అర్పించుటలో కొనసాగే యూదులు క్రొత్త నిబంధన ఆశీర్వాదాలను పొందలేరు. ధర్మశాస్త్ర క్రింద ఉన్నవారికి "తినుటకు అధికారములేదు" అనే వాస్తవం క్రైస్తవ్యం యొక్క ప్రత్యేకతను సూచిస్తుంది. అంతేగాకుండా, అది యూదామతములోని తిరిగి వెళ్ళుట అనే మరియొక ప్రమాదాన్ని సూచిస్తుంది. అలా చేస్తే వ్యక్తి దేవుని యొక్క ప్రత్యేకమైన సహవాసములో ఉండేటటువంటి అవకాశాన్ని వదులు కొనవలసి వస్తుంది. కాబట్టి "బలిపీఠము" "బలికి" ప్రాతినిధ్యము వహిస్తున్నట్టుగా ఉంటుంది, మనము సమృద్ధిగల "బల్ల" అని మాట్లాడినప్పుడు "ఆహారమని" భావించినట్లుగానే చెప్పవచ్చు.[34] అయితే మనకు భౌతికమైన బలిపీఠము లేదు, గాని క్రైస్తవ్యానికి సంబంధించిన అన్ని ప్రాముఖ్యమైన వస్తువులన్ని ఆత్మసంబంధమైనవైయున్నాయి. ఒక బల్లను, మేజా లేక సంఘము యెదుట కఱ్ఱలవలయము ఏర్పాటు చేసి "దానిని ఒక బలిపీఠము" అని చెప్పడము, తప్పు పేరుపెట్టిపిలిచినట్లువుతుంది మరియు మన క్రైస్తవ సంబంధమైన "బలిపీఠము" యొక్క స్వభావ లక్షణమును విడిచిపెట్టుచున్న వారమవుతున్నాము.

**వచనము 11-13.** పాళెమునకు వెలుపల జంతువులను దహించబడుతూ ఉండటము అనే ఆలోచన ప్రాయశ్చిత్తార్థ దినమున ప్రవేశపెట్టడము జరిగినది. పాపము కొరకు అర్పించబడే ఎద్దును **పాళెము వెలుపలికి తీసికొని పోవలెను** (చూడు లేవీయకాండము 16:27).[35] పట్టణపు **గవిని వెలుపట** యేసును సిలువ వేయడమునే ఆలోచన (వచనము 12; చూడు యోహాను 19:20) సాదృశ్యముగా నెరవేర్చబడినది.[36] అపరాధి యొక్క నిందను భరించడానికి అంగీకరించడము ద్వారా (బహుశా, "గవిన వెలుపల" అనేదానికి సంబంధించిన అర్థమిచ్చుచున్నది), యేసు మన పాపములను భరించగలిగాడు. **పాళెమును**

విడిచిపెట్టుట, (వచనము 13) అనే మాట సమాజ మందిరాలను మరియు దేవాలయమును పూర్తిగా తెగతెంపులు చేసినట్లుగా తెలియజేస్తున్నది. మనము కూడా అటువంటి ఆచారాలను బహిష్కరిస్తే, మనప్రభువు పొందిన నిందను మాదిరిగా మనము కూడా భరించిన వారమౌతాము. యేసు అర్పించిన బలికి మాదిరిగా మనము అర్పించవలసిన అవసరములేదు; ఎందుకనగా "అందరి కొరకు ఒకే సారి" ఆయన అర్పించాడు (7:27), మనము అర్పించుతూ కొనసాగాలి. మనయొక్క బలులు దేవుని స్తుతించుట, ఆయన నామమును బహిరంగముగా ఒప్పుకొనుట, దాతృత్వ కార్యములు చేయుట మరియు ఇతరులతో కలిసి పంచుకొనుట (13:15, 16) అనువాటితో కూడియున్నవి. మరొక విధముగా చెప్పాలంటే, బహిరంగ ఆరాధనలో మన విశ్వాసమును చూపించడము, ఇతరులను మార్పుచెందించడము, మరియు అవసరములో ఉన్నవారికి సహాయము చేయడమైయున్నది. ఈ విధమైన బలులు దేవునిని సంతోషింపజేస్తాయి.

యూద మతపు ఔన్నత్యము గతించిపోయినది, మరియు యూదా క్రైస్తవులు "పాళెమునకు వెలుపల"కు పోయి జరిగించే, ధర్మశాస్త్రమునకు సంబంధించిన అన్ని బంధాలను చేదించవలసిన అవసరతగలవారైయున్నారు (వచనము 13). ఇది హెబ్రీ పత్రిక పాఠకులకు చేసే తుది విన్నపాన్ని సంగ్రహపరుస్తున్నది. మరియొక సారి, మనము చేయుదము (వెళ్ళుదము) అనుమాటతో రచయిత ప్రోత్సామును **ప్రారంభిస్తున్నాడు**. అతడు మృతమై పోవుచున్న మతమును[37] విడిచిపెట్టవలెనని బలమైన వాదనను చేసియున్నాడు. అది నిజ స్వరూపము యొక్క ప్రతిరూపమైయుండి, క్రీస్తు యేసునందున్నవాటిని మాత్రమే హత్తుకొనవలెనని వాదిస్తున్నది. "పాళెమును విడిచిపెట్టుటకు" అనగా జంతు బలులను, మరియు యూదా మతానికి సంబంధించిన వాటన్నిటిని నిలుపు చేయవలెనని అర్థమిచ్చుచున్నది.

పాపపరిహారార్థముగా అర్పించబడిన జంతు **కళేబరములు** ఇశ్రాయేలీయులు "పాళెమువెలుపట" **దహించేవారు** (వచనము 11), కావున క్రీస్తు "గవిని వెలుపట" (వచనము 12) శ్రమపొందెను. యెరూషలేముకు వెలుపట చంపబడుట క్రీస్తు మరణమునకు[38] కళంకమును చేర్చేను. అది నేరస్తులు మరియు దేవదూషకులు చంపబడి ఉండే స్థలమైయున్నది. హెబ్రీ క్రైస్తవులు ఆయన **నిందను భరించుచు** దానిలో పాలుపొందుటకు ఇష్టపడవలెను (వచనము 13). దీనిని వారు ఏ విధముగా చేయుదురు?

> హెబ్రీ ప్రకారముగా, ప్రజలు తమ పాత పద్ధతులను విడిచిపెట్టి, తగ్గించుకొని భరించుటకు ఇష్టబడుట లేదు, కాని దేవునికి క్రీస్తు ద్వారా స్తుత్తులు చెల్లించుటకు ఇష్టపడుతున్నారు: క్రైస్తవ సమాజానికి సేవచేయుట, మరియు పరదేశులను ఆదరించుట, ఖైదీలను ఓదార్చుట, శ్రమపడువారిని కరుణించుట, ఇతరులయెడల శత్రుత్వము కలిగియుండుటను త్యజించడము.[39]

యూదా క్రైస్తవులు అవసరతలో ఉన్నవారి సహాయముచేయుట, తృణీకరింపబడిన వారు లేక సమాజము చేత నిర్లక్ష్యము చేయబడిన వారిని ఆదరించుటవలన క్రీస్తునిందను బరించగలిగిన వారై ఉంటారు.

ఈ దినాలలో కొందరు "యెహోషువా యూదులు"గా (యేసు యూదులుగా) ఉండడానికి ఇష్టపడుతూ, ఇంకను యూదా ఆచారాలను, పద్ధతులను ఆచరించుచున్నారు.

సాంప్రదాయముగా వస్తున్న యూదా ఆచారాలను మాత్రమే అభ్యసిస్తున్నట్లయితే, యూదులకు ఒక యూదుడుగా ఉండుటకు (చూడు 1 కొరింథీయులకు 9:20, 21) మరియు రక్షణను సంపాదించుటకు లేక కాపాడుకొనుటకు మార్గముగా కాక, అప్పుడు వారు అట్టి కార్యములను చేయుచూ, క్రైస్తవులుగా ఉండటానికి సాధ్యమవుతుంది. ఏదేమైనప్పటికిని, ఈనాడు రక్షణను వెదుకుచున్న వారందరును, క్రీస్తును మాత్రమే తమ రక్షకునిగాను మరియు ప్రభువుగాను అంగీకరించి ఆయనను అనుసరించాలి. పాతనిబంధన ఆజ్ఞలను పాటించుట ద్వారా ఒక వ్యక్తి దేవునిని మహిమ పరచలేడు. రక్షింపబడియుండడానికి దాని విధి విధానాలు ఎంత మాత్రము కోరదగినవి కావు. అన్యులనుండి క్రైస్తవులైన వారిని వాటికి బద్ధులు కమ్మని బలవంతపెట్టువారు సున్నతి పొందుమని ఆజ్ఞాపించువారు, వాటితో భాగస్తులైన వారితో చేరువారు కృపలోనుండి తొలగిపోయి ఉన్నారు. (గలతీయులకు 5:1-6). యూదా మత ఆచార సంబంధమైన నేపథ్యముగల క్రైస్తవులు పస్కా సంబంధమైన ఆచారములను పాటించడానికి ఇష్టపడుతు ఉండవచ్చును, కాని ఆలోచన చేసినట్లయితే, అది దేవునిచట్టములో ఒక భాగమై, ఛాయ రూపములో ఉన్నది, అది క్రీస్తు ధర్మశాస్త్రమును నెరవేర్చుటనుబట్టి వ్యర్థ పరచబడియున్నది (మత్తయి 5:17, 18; 1 కొరింథీయులకు 5:7). క్రీస్తు మన పస్కా పశువుగా ఉన్నాడు; ఆయన దానిని నెరవేర్చి, ఆ పాతనిబంధనను ఎత్తి వేసియున్నాడు (1 కొరింథీయులకు 5:7).

పౌలు వారితో కలిసి, యౌవనస్తుడుగా ఉన్నప్పుడు, తనతోటి వారితో కలిసి దేవాలయములో శుద్ధిచేసుకొనడానికి, ఆరాధించడానికి, కొన్ని యూదా ఆచారాలను పాటించి యున్నాడు (అపొస్తలుల కార్యములు 21:20-26). అతడు తిమోతికి సున్నతి చేయించాడు (అపొస్తలుల కార్యములు 16:1-3) అది యూదులను సంతోషింప జేయడానికి చేసాడు. ఏమైనప్పటికి, తిమోతి సగము యూదుడైయున్నాడు. అన్యుడైన తీతు మీద మాత్రము ఆ ఆచారము విధింపబడకుండునట్లు ఏ ప్రయత్నాన్ని ఎదుర్కొనడానికి పౌలు సంసిద్ధుడైనాడు (గలతీయులకు 2:3). క్రైస్తవులు కృపచేతనే రక్షింపబడియున్నారు, మోషే ధర్మశాస్త్రమువలన కాదు అని అపొస్తలునికి తెలియును. బహుశా ఒక యూదా క్రైస్తవుడు, ఆ విధమైన సూత్రాలను ఈనాడు అనుసరిస్తాడేమో కాని మనము పాత నిబంధన ఆరాధన పద్ధతులను క్రొత్తనిబంధన సంఘములోనికి తీసుకొని రాలేము.[40]

క్రొత్తనిబంధన దినాలలో, ఆచారాలను, చట్టాలను, వాటిని ముందు కాలములో బంధించబడి యున్నట్లుగా అనుసరించుటలో యూదులకు, అన్యులకు మధ్య గొప్ప భేదమున్నది, మరియు ఆ వ్యత్యాసమును నేడు గుర్తించవలసియున్నది. యూద మతము యొక్క "పాళెమునకు వెలుపలకు వెళ్ళు"టకు అనే సురక్షితమైన పద్ధతిని ప్రతి ఒక్కొరు అనుసరించవలసియున్నది. రచయిత, యూదా మతముతో వారికున్నా బంధాలు, తెంచుకొనవలెనని వారిని ఆదేశిస్తున్నాడు.[41]

**వచనము 14.** యెరూషలేమునకు సంబంధించిన "పాళెము" లోపల శరణుకోరడము అనేటటువంటిది సంభవించబోయే యెరూషలేము పతనమును గురించి యేసు ఉపదేశమునుండి తెలియజేయబడినట్టె అపొస్తలుల దృష్టిలో అది బుద్ధితక్కువ పనియై యున్నది. ఈ వచనము, యెరూషలేము నాశనమగునని సూచించవచ్చును మరియు నిశ్చయముగా దేవునిని ఆరాధించుట కొరకు ప్రత్యేకించబడిన పరిశుద్ధ స్థలముగా ఉండదు

అని తెలియజేయుచున్నది. సరిగ్గా దేవాలయానికి సంబంధించినటువంటి అడ్డుగా ఉన్నరాళ్ళు అన్నియు ఉన్నాయి. మొదటి శతాబ్దమునుకు సంబంధించిన హేరోదు దేవాలయము యొక్క బయట వైపునున్న రక్షణగోడ మాత్రమే నిలిచియున్నది, కాని మిగిలియున్న ఒక భాగాన్నే నేడు "విలిపించుచున్న గోడ" అని పిలుచుచున్నారు.

ఈ భూమి మీద **నిలువరమైన పట్టణము**[42] మేది లేదు. ఆ "పట్టణము" త్వరలోనే నశించిపోబోవుచున్నది తెలుసుకొనుట మరియు దాన్ని వెనుక విడిచిపెట్టబడి ఉండేది సహనముతో కూడిన విశ్వాసము, ప్రదర్శించబడానికి మిగిలి ఉంటాది, మరియు ఆ శ్రేష్ఠమైన పట్టణముకొరకు అబ్రాహాము ఎదురుచూసాడు. పరలోకము–అది స్థిరమైన పునాదులతో నిలిచియున్న పట్టణమైయున్నది (హెబ్రీయులకు 11:10, 16). భూమి మీదనున్న ప్రతి పట్టణము "చలించబడునటువంటి" వస్తువుల సముదాయ భాగాలతో నిండి ఉంటాయి, (హెబ్రీయులకు 12:27). ఒకని స్వదేశమును ప్రేమించుట లేక దాని నాయకులను ప్రేమించుట వలన ఒకని ఆత్మకు శాశ్వతమైన విశ్రాంతిని తీసుకొనిరాలేదు.[43] శాశ్వతమైన దేవుని పట్టణమునందు నమ్మకముంచుట ద్వారా మనకున్న వాటితో తృప్తి పొందియుండడానికి మనలను సంసిద్ధులను (బలపరుస్తూ) చేస్తూ ఉంటుంది.

**వచనము 15.** కొందరు వారి సమాజ ఆరాధన మరియు దేవుని స్తుతించడానికి నిర్లక్ష్యము చేస్తున్నారు, వారిని గురించి ఈ పాఠ్య సందర్భము అందిస్తున్నది (10:25 మీద వ్రాయబడిన వివరణలు చూడుము). వారు దేవుని ఆరాధించినట్లయితే లేక బహిరంగముగా వారి యొక్క విశ్వాసమును చూంపించినట్లయితే హింసవలన వచ్చేభయాందోళనలను పొందవలసి వచ్చునేమో వారు ఆలోచించవచ్చును.

తన పాఠాన్ని ముగించేముందు, క్రైస్తవుల "యాజకత్వపు" పనిని గురించి రచయిత ప్రస్తావించాడు. మనము ఒకనినొకరు బుద్ధిచెప్పుకొనుచూ చేయదము అనేది ఈ పత్రికలోని తుది ఉపదేశముగా ఉన్నది. బలులు అందరి చేత అర్పించబడాలి. మన పెదవులతో దేవుని స్తుతించుట ప్రాముఖ్యమైనది, కాని అది మాత్రమే సరిపోదు. మనము జీవిస్తూ విశ్వాసమును పంచుకొవాలి. ఆరాధనకు సంబంధించిన మన బలి అర్పణ మానవ నిర్మితమైన బలిపీఠమునుండి వచ్చినది కాదు, మన **జిహ్వాఫలము అర్పించుట** ద్వారా వచ్చింది. మన హృదయాలలోనుండి వచ్చిన మాటలు పెదవుల ద్వారా అర్పించబడి దేవుని మహిమపర్చడానికై ఉన్నాయి. ఆదిమ క్రైస్తవులు ఏ అర్పణనైనను, ఏ బలిపీఠము మీదనైనను అర్పించడానికి వారు సిద్ధపడితే వారు నేరస్తులుగా ఎంచబడ్డారు. నిశ్చయముగా వారు అర్పించవలసిన అర్పణలు ఉన్నాయి, కాని అవి ఆయన ద్వారా అర్పించవలసిన ఆత్మసంబంధమైన బలులైయున్నవి, (చూడు, రోమీయులకు 12:1, 2). ఈ మాటల మీద గొప్పగా వివరణ ఇవ్వబడియున్నది, క్రీస్తు ద్వారా **ఎల్లప్పుడు స్తుతియాగము చేయుదుము,** అంతే గాని ఏ విధమైన యూదుల బలి అర్పణ క్రమము ద్వారా మాత్రము కాదు.[44] యేసునందు విశ్వాసముగల ఏ యాజకుడైనా సరీ, దానిని గుర్తుచేసుకొనవలసిన అవసరతగలవారైయున్నారు "భవిష్యత్తులో అన్ని బలులు నిలిపి వేయబడతాయి; కాని స్తోత్రార్పణలు మాత్రము ఆగిపోవు."[45] పాతనిబంధనను గురించిన వారి పరిశీలన మీద ఆధారపడి, ఈ మాటను రబ్బీయులు చెప్పుచున్నారు.

మనము క్రీస్తుకు విశ్వాస పాత్రులుగా నిలిచి ఉన్నట్లయితే, మనము నిరవదికముగా

స్తోత్రము చెల్లించాలి! ఇది హెబ్రీయులకు 12:28 వచనములోని "అంగీకారమును ప్రీతి కరమైన సేవ"యై యున్నది. **జిహ్వాఫలమును గురించిన భావన**, ఆయన నామమును ఒప్పుకొనుచు (స్తుతులు చెల్లించుచు) అనేది హోషేయా 14:3నుండి వచ్చినది (14:2; సెప్టూజెంటు). "కృతజ్ఞతలు చెల్లింతుము" లేక "ఒప్పు కొనుట" అనునది *homologeō* గ్రీకు పదమునుండి వచ్చినది, దాని అర్థము వర్తమాన కాలములో నిరవధికముగా చెల్లించు స్తుతియాగమైయుండవచ్చును.

పరిశీలించిచూచినచో, నాలుక లేక నోటి మాటలు (జిహ్వాఫలము) ఒక బల్యర్పణగా ఎంచబడుతుంది. సంగీత ధ్వనులు గాత్రమునకు సంబంధించి ఉండవచ్చు గాని పదాలకు సంబంధించినవి కావు; కేవలము నోటితో శబ్దములు చేయుట, "ఒకరితో ఒకరు మాట్లాడుట" వంటి (ఎఫెసీయులకు 5:19) ఒక అర్థమంతమైన విధానము కాదు. ప్రేమతోకూడిన మరియు కృతజ్ఞతాసుత్తులు చెల్లించుట వంటివి బలుల కంటె శ్రేష్టమైనవి. క్రీస్తు బల్యర్పణ, జంతు సంబంధమైన బలుల కంటె నిరంతరము సంపూర్ణ సిద్ధిని కలుగజేసియున్నది. ఆరాధన ఒక అర్పణగా కీర్తనలు 50:12-15లో పరిచయం చేయబడినది.

**వచనము 16.** ఇక్కడ ఇచ్చుట అనేది, పాలు **పంచుకొనుట** (*koinōnia*)గా చెప్పబడినది. ఇది రోమీయులకు 15:26లో చెప్పబడియున్న చందా కొరకైవాడబడిన గ్రీకుమాటయైయున్నది. మన ఇచ్చుట "కలిసి పంచుకొనినదై," తప్పిని సరిమైనదిగా ఉండాలి. ఎందు చేతనంటే ఈ అర్పణ ఒక నిజమైన సహవాసముగా *koinōnia* ఉంటుంది. ఔదార్యకార్యములు మన "సజీవయాగము"నకు సంబంధించిన భాగమై యున్నది (రోమీయులకు 12:1). సహాయము అవసరమైనవారు ఎల్లప్పుడు మీతోనే ఉన్నారు (మార్కు 14:7), మరియు క్రైస్తవులు వారి దాతృత్వక్రియల విషయమై గుర్తించదగినవారై యుంటారు. కొందరు హెబ్రీయులు వారి వస్తువులను పోగొట్టు కొనియున్నారు, లేక చట్ట సంబంధముగా జప్తుచేయబడటముగాని దొంగిలించబడము గాని జరిగియున్నదని గుర్తుచేసుకోవాలి (హెబ్రీయులకు 10:34). ఏ ప్రజలైతే "సంతోషముగా" వారికున్నవి నష్టపోవడాన్ని ఇష్టపడ్డారో, వారి భౌతిక సంబంధమైన వస్తువులు ఇతరులతో పంచుకోవడము వారికి సమస్యగా ఉండనే ఉండదు. పాలు పంచుకొనే పనిలో క్రీస్తుతో భాగస్తులైనట్లుగానే ప్రతి ఒక్కరితోను మనము భాగస్తులమైయున్నాము.

## ప్రస్తుత నాయకుల అదుపులోను, ఇతరులను కొరకు ప్రార్థించుటలోను నిలిచి ఉండుడి (13:17-19)

**17మీ పైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పచెప్పవలసినవారివలె మీ ఆత్మలను కాయుచున్నారు; వారు దుఃఖముతో ఆ పని చేసిన యెడల మీకు నిష్ప్రయోజనము గనుక దుఃఖముతో కాక, ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడియుండుడి.**

**18మా నిమిత్తము ప్రార్థనచేయుడి; మేమన్ని విషయములలోను యోగ్యముగా ప్రవర్తింప గోరుచు మంచి మనస్సాక్షి కలిగియున్నామని నమ్ముకొనుచున్నాము. 19మరియు నేను మరి త్వరగా మీయొద్దకు మరల వచ్చునట్లు ఈలాగు చేయవలెనని మరి యక్కువగా మిమ్మును బతి మాలుకొనుచున్నాను.**

మార్పుచెందని యేసు క్రీస్తు స్వభావాన్ని మరియు క్రైస్తవ బోధకు సంబంధించిన దానిని గట్టిగా పట్టుకొనవలసిన అవసరతను గురించి చర్చించిన తర్వాత, రచయిత నాయకులవంశమునకు వెళ్ళాడు. సంఘములోని నాయకుల యెడల మన బాధ్యతపై దృష్టిమళ్ళించియున్నాడు. వారు కొందరిని పరలోక సంబంధమైన గురివైపు నడిపించడానికి ఒక పవిత్రమైన ఆసక్తిని కలిగియున్నారు. అదే సమయములో, వారు సాధించవలసిన పనిలో సహాయము చేయవలసిన అవసరత మనకున్నది.

**వచనము 17.** (సంఘ) **నాయకులుగా** విధేయత చూపించుటకు సంబంధించిన ఆజ్ఞ వర్తమానకాలములో ఉన్నది. అది ప్రస్తుతానికి "ఆత్మలను కాయువారికి" సంబంధించిన దానిని సూచించుచున్నది, కాని 13:7లోని గతానికి సంబంధించినవారిని కాదు. ఆత్మలను కాయుచున్నటువంటి వారు పెద్దలు అయివుంటారు. వారు అలసట లేకుండా గొఱ్ఱెలను సంరక్షించడానికి తగిన కాపరులవలె ప్రయత్నిస్తూ ఉన్నారు (అపొస్తలుల కార్యములు 20:17, 28–30). సహజముగా, క్రమముగా సంఘ సమావేశాలకు హాజరగుతుండడం, వలన సంఘ పెద్దలకు, వారి ఆధీనములోని సభ్యుల యొక్క ఆత్మీయ స్థితిని తెలుసుకోవడానికి సహాయకరముగా ఉంటుంది.

నిజానికి, "పెద్దలు" మరియు "కాపరులు" ఈ రెండు పేర్లు, ఒకే పనిని (అధికార బాధ్యతను) అపొస్తలుల కార్యములు 20 అధ్యాయములో ప్రదర్శితము చేయబడినది. పౌలు "పెద్దల" (*presbuteroi*; రోమీయులకు 17 వచనము) కొరకు పంపించాడు మరియు అటు పిమ్మట వారిని "పై విచారణ చేయువారు" (*episkopoi*; వచనము 28) అని పిలిచాడు. వారి కాపరి పని కాయుట మరియు పోషించుట (*poimainō*; వచనము 28), అది "అధ్యక్షుల" పనియైయున్నది. కావున "పెద్దలు" మరియు "పై విచారణ చేయువారు" ఇవన్ని కాపారులు అను లాటిన్ పదమునకు సంబంధించిన "అధ్యక్షులు" అనుటకు సమానమైనవి. "పెద్దలు" కొరకు వాడబడిన ఈ లాటిన్ పదము ఎఫెసీయులకు 4:11లో మాత్రమే KJVలో కనిపిస్తుంది. క్రొత్త నిబంధనలోని ఈ వివరణాత్మకమైన పధాలన్నీ ఒకే హోదా కొరకు వినియోగింపబడినవి. ఇదే పదము మరల 1 పేతురు 5:1–4లో, "పెద్దలు" (*presbuteroi*; వచనము 1)కు, "మందను కాయుటకు" (*poimainō*; వచనము 2a), అనగా మందను పోషించుట లేక కాపరి యొక్క పని/అధక్షుని యొక్క పని, మరియు "పై విచారణ" (*episkopeō*; వచనము 2b) చేసే పనిని తెలియజేస్తున్నది.

క్రొత్తనిబంధన, సంఘ నాయకత్వము కొరకు మాదిరిని స్పష్టముగా రూపొందించుచున్నది. ప్రతి సంఘములోను పెద్దలు నియమించబడియున్నారు అని అపొస్తలుల కార్యములు 14:23లో తెలియజేయుచున్నది. ఎఫెసు సంఘానికి పెద్దలు సేవ చేసియున్నారని అపొస్తలుల కార్యములు 20:17, 28–30 వచనములు సూచించుచున్నవి. ఫిలిప్పీ సంఘము "పై విచారణచేయువారు"ను ("పెద్దలు") మరియు "పరిచారకులను" (ఫిలిప్పీయులకు 1:1) కూడా కలిగియున్నది. వారి అర్హతలు యొక్క జాబితా 1 తిమోతి 3:1–12 మరియు తీతు 1:5–9లోను వ్రాయబడియున్నవి. వివిధ మత సంబంధమైన వర్గాలు, నిర్వాహణ పద్ధతులలో విభేదిస్తున్నవి, కాని లేఖనములు బోధించు దానిని మనము అనుసరించవలసినవారమై యున్నాము. స్వతంత్ర ప్రతిపత్తిగల ప్రతిస్థానిక సంఘము యొక్క పైవిచారణ చేయునటువంటి ఒక పెద్దరిక స్థానము కొరకైన మాదిరిని మనము

పునర్విమర్శ చేసినట్లయితే లేఖనములోని అధికారపూర్వకమైన మాదిరిని మనము ఏ విధముగా స్థాపించగలము? ప్రధాన నిర్ణయాలు చేసే విషయములలో పెద్దలు అపొస్తలులతో కలసి పని చేసారు (అపొస్తలుల కార్యములు 15:6, 22, 23). యూదయలోని సంఘపు వారికి సహాయము చేయడానికి ఏదో ఒక సమాంతర సంఘ అధికార వ్యవస్థ ధనాన్ని పొందియుండలేదు గాని పెద్దలే నిర్వహించిరి (అపొస్తలుల కార్యములు 11:27–30). సంఘానికి సంబంధించిన దాని కొరకు పని చేసేటటువంటి సంఘ సంబంధిత సంస్థల గురించి క్రొత్త నిబంధన ఏ విధమైన సమాచారాన్ని తెలియజేయడము లేదు.

ఈ ప్రతిక గ్రహీతలు తమంతట తాముగా నాయకత్వమునకు సంబంధించిన దానిలో భాగస్తులు కారు; వారు తమ నాయకులకు విధేయులవ్వడానికి మరియు **లోబడియుండుటకు** పురికొల్పబడిరి. “లోబడు” (*peithō*) అనగా “లోబరుచుటకు,” “ఉపశమనము చేయుటకు,” లేక “వారితో సమాధాన పడుటకు” అనే భావాన్నిచ్చుచున్నది. “విధేయత” చూపుటకు అను ఆజ్ఞ “లోబరుచుకొను” (*hupeikō*) అనగా “లొంగిపోవుట”కు; ఇక ఎన్నటికిని ప్రతి ఘటించకుండా లేక “లొంగిపో” అనుభావముల చేత బలపర్చబడియున్నది. కొన్ని మత సంబంధిత వర్గాలు స్థానిక సంఘాలకు నాయకత్వమునప్పగించుచున్నవి, అది కొత్తనిబంధన బోధనుండి వెనుకకులాగుచున్నది. ఖచ్చితముగా, పెద్దలు తమ పనికి సంబంధించిన విషయాలను గురించిన అభిప్రాయము కొరకు సలహాలు వెదకువలసినవారైయున్నారు. ఏదియేమైనా, “దేవోక్తులు బోధించినప్పుడు, యేసుకు విశ్వాసము చూపించుట కొరకు వారు ఉద్బోధించినప్పుడు, మన బేధాభిప్రాయాలను వారి మార్గదర్శత్వానికి అనుగుణముగా లోబరచాలి. అలవాటుగా లోబడుట (ఆదేశ వర్తమానకాలము) అనేది ఆజ్ఞాపించబడిన విషయమైయున్నది.”[46] “విధేయతచూపు” మరియు “లోబడు” అనే రెండు పదాలు నిర్లక్ష్యము చేయబడనటువంటి రెండు కీలకమైన మాటలుగా ఉన్నాయి.

పెద్దలు పురుషులైయుండి వారు స్థానిక సంఘములో పని చేస్తూ జీవించువారుగా ఉన్నారు, అంతేగాని, సంఘానికి సుదూరముగానున్న కొన్ని కార్యాలయాలలోని బూర్జువా అధికారులవంటివారు కానేకాదు. బహు ఆకర్షితులైన అతిథి బోధకులుగా లేక నిపుణులవలే సహోదరులకు మిరు మిట్లు గొలుపునట్టి వారుగా వారు కన్పించక, వారి పని అవసరమైనది గాను మరియు విధేయతతో కూడిన సేవగాను ఉండవలసియున్నది (1 పేతురు 5:1–5).

సెప్టుజేంటు (LXX) “పాలించు అధికారముగల” “నాయకులను” (*hēgeomai*) గురించి సూచిస్తుంది. కొంత ఆధిపత్యముగల అధికారము ఇక్కడ వివరించబడియున్నది, కాని ప్రత్యేకమైన కార్యాలయ పనిని చూచించుట లేదు. సాంప్రదాయవాడుకలో *episkopoi* పెద్దలు (“పైవిచారణ చేయవారు” లేక “అధ్యక్షులు”) రాజకీయ అధికారులైయుండి సంఘాలను పర్యవేక్షణ చేయడానికి, రాజ్య విచారణచేయడానికి, మరియు నగరాలకు సంబంధించిన విషయాల యొక్క వ్యాపార కార్యకలాపాలను తనిఖీ చేయడానికి ఏథెన్సునుండి పంపబడ్డారు.

సంఘానికి సంబంధించిన ప్రతిసభ్యుడు ఒక స్థానిక సంఘములో ఉండాటానికి ఇష్టపడాలి, అతడు లేక ఆమె అక్కడ ఆత్మసంబంధమైన పైవిచారణ చేయు కాపరుల క్రింద ఉంచబడి ఉండాలి. నాయకులు విశ్వాసమునకు దూరమైనప్పుడు, ఒక వ్యక్తి గ్రుడ్డిగా నిరంతరము వారికి విధేయులై ఉండాలని దీని అర్థము కాదు, అలాగు అర్థమిచ్చుట లేదు.

**కాయుచున్నారు** (*agrupneō*) అనే మాట "ఒక సమాజమును గురించిన పర్వేక్షణ కొరకు వాడబడిన సాంకేతిక పదము కాదు, దానికి బదులుగా *episkopein,* రాబోవు తీర్పును గురించి బుద్ధిచెప్పుటలో కనిపెట్టయుండుటకు అని సాధారణముగా వినియోగించబడినది (మార్కు 13:33; లూకా 21:36; ఎఫెసీయులకు 6:18)."[47] మనసులో నిత్యత్వపు ఆలోచనచేసినప్పుడు, "నాయకులు" **ఆత్మలను కాయుచున్నారు.** మన ఆత్మలను సరియైన మార్గములో ఉంచుటకు ఎదో ఒక రకమైన బలపర్చే విధానము అవసరమని ఇది తెలిజేయుచున్నది!

"కాయు" అను పదము నిద్రలేమి కలిగించు విధానమును సూచించుచున్నది.[48] పెద్దలఅక్కర ఈ స్థాయికి చేరినప్పుడు, సహోదురలను తమ వెంట యిడ్చుకొనిపోవు అబద్ధబోధకులకు వ్యతిరేకముగా సంఘాన్ని సంరక్షించడానికి పౌలు ఇచ్చిన ఆదేశాలను అనుసరిస్తున్నట్లయితే, తప్పిపోయిన సహోదరులను నడిపించగలరు (చూడు అపొస్తలుల కార్యములు 20:28–31). వారు "ఆత్మలను" (*psuchē*) "కాయుచున్నారు" అనగా వ్యక్తులు దానిలో చేరియున్నారనే అర్థమిచ్చుచున్నది.

సంఘ పెద్దలు పనిని సంతోషముతో జరిగించుటకు ప్రతి సంఘము సహాయము చేయవలసిన గురిగలవారైయుండాలి. వారు ప్రధాన కాపరి ప్రత్యేక్షమైనప్పుడు (1 పేతురు 5:4), ప్రతి ఒక్క సభ్యుని గురించి ఆయనకు చెప్పడానికి వారు తగినవారుగా ఉండాలని మనము ఆశించాలి. "ఈ క్రైస్తవుడు మంచి వాడు మరియు అంతము వరకు విశ్వాసముగా ఉన్నాడు" అని వారు చెప్పాలి. "నా పిల్లలు సత్యమును అనుసరించి నడుచుకొనుచున్నారని వినుటకంటే నాకు ఎక్కువైన సంతోషము లేదు" (3 యోహాన 4 వచనము) యోహాను చెప్పాడు. థెస్సలొనీకయలో మార్పునొందిచిన వారిని గురించి అదే మాదిరిగా పౌలు భావించియున్నాడు (1 థెస్సలోనికయులకు 2:19, 20). విశ్వాసమునందున్న తన పిల్లలు "అతిశయ కారణము" కలుగజేసియున్నారని పౌలు చెప్పాడు (ఫిలిప్పీయులకు 2:16).

"మేము విచారిస్తున్నాము తండ్రీ. అతనిని విశ్వాసములో ఉంచడానికి మేము ప్రయత్నించాము; కాని అతడు తొలగిపోయాడు, మరియు మా ప్రయత్నాలన్ని కూడా అతనిని పునరుద్ధరించలేక పోయాయి"[49] అని మనలో ఏ ఒకరిని గురించి మన పెద్దలు ఈలాగు చెప్పడానికి అవకాశమివ్వకూడదు. అవిశ్వాసియైన క్రైస్తవుడు **నిష్ప్రయోజనము** అని చెప్పడము ఒక నీచమైన వాఙ్మూలముగా ఉంటుంది (హెబ్రీయులకు 10:31; 12:29 ఆలోచించు). నిష్ఫలుడైన, అవిశ్వాసియైనవారు పెద్దలకు నిరాశను కలిగిస్తారు, సహోదరులకు శక్తివంతమైన ప్రమాదాన్ని తెస్తారు, మరియు తనకుతానే నిత్యనాశనమును తెచ్చుకుంటాడు.

**వచనములు 18, 19.** రచయిత మనము మరియు **మనలను** గురించి 18, 21. వచనములలో మాట్లాడియున్నాడు. అది వాస్తవముగా బహువచన రూపమైయున్నట్లయితే (మరియు అది ఒక సంపాదకీయమైన "మనము" కాదు), ఇతరులు ఈ గ్రంథ రచన వ్రాసియుండవచ్చునని చూపిస్తున్నది. 19 మరియు 22 వచనములలో మనము ప్రథమ పురుష ఏక వచనమును కలిగియున్నాము. హెబ్రీ పత్రిక మొదటి పాఠకులు రచయితను ఎరిగియున్నారని ప్రత్యక్షపరుచుచున్నది. దేవుడు అతనిని అందించగోరిన సందేశమును వ్రాసినందున, అందుచేత ప్రస్తుతము రచయిత (అప్పటికి) ఒక స్పష్టమైన

మానసిక సంసిద్ధతను కలిగియున్నాడు. వారిని ఎదుర్కొంటున్న ప్రమాదాన్ని గురించి పదే పదే తన పాఠకులను అతడు హెచ్చరించి యున్నాడు, అయితే అతనికి వారి సహాయం అవసరమైయుంది.

రెండు విషయాలకు సంబంధించి పాఠకులు ఒప్పించబడ్డారు. మొదటిగా, వారు తన నిమితము దేవునికి **ప్రార్థన చేయు**వలసినదిగా రచయిత కోరియున్నాడు (లేక "ప్రార్థించుటయకు నిలకడగా ఉండాలి," వచనము 18లోని కాలబోధకమునుబట్టి). మరీ ఎక్కువగా (వచనము 19) అనే మాట వారు **ఈలాగు చేయుచున్నారని** తెలియజేస్తున్నది. రెండవదిగా, తన మనస్సాక్షిని గురించి సాక్ష్యముగా ఆలోచించవలెనని వారిని అతడు బ్రతిమలాడి యున్నాడు; అది అతడు వారితో కలిగియున్న తన నిజాయితీతో కూడిన సంబంధమునకు సాక్షిగా అతడు అందించియున్నాడు (చూడు రోమీయులుకు 9:1; 2 కొరింథీయులకు 1:12; 6:3). అతడు అన్ని **విషయములలోను యోగ్యముగా** ప్రవర్తించినందున వారి ప్రార్థనలను కోరియున్నాడు. అతడు తన విధిని హృదయ పూర్వకముగా చేసియున్నాడని అతనికి తెలియును. పౌలు తన పత్రికల ముగింపులో తరచుగా ప్రార్థనలు చేయవలెనని కోరియున్నాడు (రోమీయులకు 15:30; ఎఫెసీయులకు 6:18, 19; కొలొస్సయులకు 4:3; 1 థెస్సలొనీకయులకు 5:25; 2 థెస్సలొనీకయులకు 3:1). మొదటి శతాబ్దానికి చెందిన ఏ పరిశుద్ధుడైన సమాజముగా ఇటువంటి అభ్యర్థన (కోరిక) చేయుడము తప్పని సరియై ఉంటుంది.

రచయిత హెబ్రీ క్రైస్తవుల యెడల వేషధారణతో కూడిన అతిశయము కలిగియుండలేదు, రాబోయే ప్రమాధాలను గురించి అతడు సాధాణమైన రీతిలోనే హెచ్చరించియున్నాడు. అదే మాదరిగా అతడు యూదామతానికి రాబోవు అంతమును గురించి మరియు దాని బల్యర్పణ విధానమును గురించి వారి చెప్పియున్నాడు. కొందరు రచయిత యొక్క యథార్థతను గురించి శంకించారు లేక ఆ విధమైన జాగ్రత్త తీసుకొనవలసిన అవసరతలేదని అన్నారు.

రచయిత ఈ యొక్క సహోదరుల మీద, వారి ప్రార్థనల మీద నమ్మకాన్ని తెలియజేసియున్నాడు. ఆయన వారి యెద్దకు **మరల** వెళ్ళుటకు ఆశించియున్నారు (వచనము 19) అతడు జైలులో ఉన్నాడా? వారిని తిరిగి దర్శించడానికి - బహుశా సాతాను చేత (1 థెస్సలొనీకయులకు 2:18) అతడు అడ్డగింపబడియున్నాడా? చెరకాలమైయుండవచ్చుననేది వివరణయై యుండవచ్చు. ఇశ్రాయేలీయుల యొక్క ప్రతిబిడ్డకు యెరూషలేము "గృహముగాను," వారి కలలకు సంబంధించిన భూమిగాను ఉన్నది. తన రెండవ చెర సమయములో పౌలు అటువంటి విమర్శలు చేసి ఉంటాడు, ప్రాణముతో తాను రోమును విడిచిపెట్టి వెళ్ళలేనని ముందుగానే అతనికి తెలుసు (2 తిమోతి 4:6–8లో అతడు చెప్పియున్నట్లుగా). యెరూషలేములో గమలీయేలు పాదముల యొద్ద ధర్మశాస్త్రములో పరిపూర్ణుడైనాడు, ఆ విధముగా ఆ గొప్పపట్టణము అతనికి రెండవ ఇలుయైయున్నది.

ప్రార్థన కొరకు అభ్యర్థించడము నిశ్చయముగా, క్రొతనింబంధన పరిశుద్ధులలో అది యొక సాధారణమైన సంభవమైయున్నది, గాని అది పౌలుకు అత్యధికమైన వాడుకయైయున్నది.[50] ఫిలేమూను యొక్క ప్రార్థనను బట్టి అతడు త్వరలోనే సహోదరులను చూడవచ్చునని విశ్వసించాడు (ఫిలేమూనుకు 22). అది స్పష్టముగా, ఏ విధమైన అద్భుతమునకు సంబంధించి ఉండలేదు, అయినప్పటికిని, అది దేవుని కృపా

కటాక్షముతో కూడిన కార్యమైయుంది. హెబ్రీ రచయితకు అపొస్తలుల కార్యములు 12లోని పేతురు యొక్క అద్భుతమైన విడుదలను గురించి మరియు అపొస్తలుల కార్యములు 5:18-21లోని అపొస్తలుల విడుదలను గురించియు తెలిసియుండవచ్చు. అయితే తన యొక్క లేక తన పాఠకుల యొక్క ప్రార్థనలకు అవిధమైన ప్రత్యుత్తరమును అతడు ఎదురుచూసాడనడానికి సాక్ష్యాధారమేది లేదు. అతడు ఖైదు చేయబడియుండక మరియు తిమోతి విడుదల చేయబడియున్నాడని తెలుసుకొనియున్నయెడల (వచనము 23), వారిద్దరు కలిసి హెబ్రీయులను దర్శించగలమనే నిరీక్షణ కలిగియుండేవారు. అతడు వ్యక్తిగతముగా పత్రికను అందజేసినయెడల చాలా విషయాలను వారికి వివరించియుండగలడు.

## దేవుని యొద్దకు మరియు సహోదరుల యొద్దకు చేరు (13:20-25)

**20-21గొఱ్ఱెల గొప్ప కాపరియైన యేసు అను మన ప్రభువును నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమునుబట్టి మృతులలోనుండి లేపిన సమాధానకర్తయగు దేవుడు, యేసు క్రీస్తుద్వారా తన దృష్టికి అనుకూలమైనదానిని మనలో జరిగించుచు, ప్రతి మంచి విషయములోను తన చిత్త ప్రకారము చేయుటకు మిమ్మును సిద్ధపరచును గాక. యేసు క్రీస్తుకు యుగయుగములకు మహిమ కలుగునుగాక. ఆమేన్.**

**22సహోదరులారా, మీకు సంక్షేపముగా వ్రాసియున్నాను గనుక ఈ హెచ్చరికమాటను సహించుడని మిమ్మును వేడుకొనుచున్నాను. 23మన సహోదరుడైన తిమోతికి విడుదల కలిగినదని తెలిసికొనుడి. అతడు శీఘ్రముగా వచ్చినయెడల అతనితోకూడ వచ్చి మిమ్మును చూచెదను.**

**24మీ పైని నాయకులైనవారికందరికిని పరిశుద్ధుల కందరికిని నా వందనములు చెప్పుడి. ఇటలీవారు మీకు వందనములు చెప్పుచున్నారు.**

**25కృప మీ అందరికి తోడైయుండును గాక.**

రచయిత తన పాఠకులకు సందేశాత్మకముగా ఇచ్చిన చివరి మాటలు ఏమిటి? పాత నిబంధనకు క్రొత్తనిబంధనకు మరియు నూతనమైన మరియు సజీవమైన నియమమునకు మధ్యనున్న తారతమ్యమునకు సంబంధించిన ఒకలోతైన మరియు ఆసక్తి కరమైన అధ్యయనము ద్వారా అతడు వారికి వాస్తవాన్ని బోధిస్తూ, సత్యానికి తీసుకువచ్చాడు. ఇప్పుడు వారికి వీడ్కోలు చెప్పడానికి సమయమైయున్నది. స్తోత్రము, బుద్దిచెప్పుట, మరియు సంతోషించుట చేత అతడు ముగించాడు.

**వచనములు 20-21.** తన కొరకైన వారి ప్రార్థనల కొరకు ఆశించి వారిని అభ్యర్థించాడు, తర్వాత రచయిత వారి కొరకు ప్రార్థించాడు. **సమాధానకర్తయగు దేవుడు** మాత్రమే నిజమైన సమాధానాన్ని అనుగ్రహించగలదు. “సాతానును మీ పాదముల క్రింది చితుక త్రొక్కించగల” దేవుడు ఆయనయైయున్నాడు (రోమీయులకు 16:20). “సమాధాన కర్తయగు దేవుడు” అనే మాట క్రొత్త నిబంధనలో పౌలు చేత ఇంకా ఆరు సార్లు క్రొత్తనిబంధనలో వినియోగించబడినది.[51] దేవుడు విడిచిపెట్టినప్పుడు, సమాధానమేది ఉండదు. సిలువ మీద క్రీస్తు మరణించి యుండుట చేత మనకు సమాధానము దొరికినది (ఎఫెసీయులకు 2:14-17), అది రాజ్యము/సంఘములోని యూదుల మరియు అన్యుల

మధ్య సమాధనమును తీసుకొనిరాగలదు. యేసు క్రీస్తునందు విశ్వాసముంచుట ద్వారా సంఘమునకు అటువంటి సమాధానము దేవుడు మాత్రమే ఇవ్వగలడు.

హెబ్రీ పత్రిక వ్రాయబడిన వారి సంఘాలలో వర్గపోరాటాలు నెలకొని ఉన్నాయి. వారి భ్రష్టత్వ సంభవము, సంభవించకపోయినప్పటికి, క్రీస్తు ఇవ్వదలచుకొన్న దానిని నాశనం చేయును – సమాధానముతో కూడిన వారి ఆత్మల రక్షణ. హెబ్రీ క్రైస్తవుల మధ్యను మరియు దేవునితోను సమాధానము కలిగియుండవలసిన అవసరత ఉంది. ఈ రచనా కాలము తరువాత యెరూషలేములో ఇక సమాధానముండబోదు. దానికి భిన్నముగా, సమాధానము దేవుని గుణలక్షణమైయున్నది.

యేసు **గొప్పకాపరియైన,** మన ఆత్మల యొక్క ఒకే ఒక మానవ–కాపరియైయున్నాడు (పాస్టర్, కాపరి).[52] ప్రతి స్థలము మరియు ప్రతి సమయములోనున్న ప్రజలకు ఈ సాదృశ్యము ఒక మృద్ధువైనా విజ్ఞప్తిని చేయుచున్నది. “యేసు, ప్రేమించు కాపరి” వంటి కీర్తనలు మన ఆత్మలను సంరక్షిచుచున్న వానిని ఆరాధించువారి యొద్దనుండి ప్రీతికరమైన హృదయ స్పందన అందించబడుటకు ప్రోత్సహిస్తుంది.

హెబ్రీ పత్రిక 20వ వచనములో మాత్రమే క్రీస్తు పునరుత్థానమును గురించిన సమాచారాముంది, యేసు దేవుని కుడిపార్శ్వమున ఉన్నాడు అనే దానిని పదేపదే సూచిస్తున్నది.[53] ఏమైనప్పటికిని, పునరుత్థానమును (*anastasis*) గురించిన మాట 6:2 మరియు 11:35లోను ఉపయోగించబడినవి, కాని ఈ వచనములో కనిపించుటలేదు. దానికి బదులుగా, *anagō* పదాన్ని మనము కనుగొనుచున్నాము, దాని అర్థము **పోషించుట** లేక “నడిపించుట” యైయున్నది. క్రీస్తును **మృతులలోనుండి** లేపి మరియు పరలోకమునకు కొనిపోబడెను. యేసు తన రక్తము చిందించియుండుట చేత మరియు క్రొత్త నిబంధనలో ప్రవేశపెట్టుట వలన ఇది జరిగియున్నది. దానినంతటిని సంపూర్తిగా నెరవేర్చినవాడైనందున, ఈ పరిశుద్ధులను “సిద్ధపర్చుటకు” కావలసిన దానినంతటిని ఆయన చేయగలిగిన సమర్థుడైయున్నాడు (చూడు వచనము 21), లేక వారిని “పరిపూర్ణులుగా” చేయుటకు (ASV), అనగా “సంపూర్ణులుగా” అని అర్థమిచ్చుచున్నది. దేవని సహయముతో చేయవలసిన ప్రతిదానిని వారు చేయగలరు.

యేసు **గొర్రెల** “గొప్ప కాపరి” యైయున్నాడు మరియు ఆయన “ప్రధాన–కాపరియై” యున్నాడు (1 పేతురు 5:4). పాతనిబంధనలో, దేవుని ప్రజలకు సంబంధించిన “కాపరి” దేవుడే లేక మోషే (చూడు కీర్తనలు 77:20; 95:7). ఈ “గొప్ప కాపరితో” దైవము తప్ప మరి ఎవరూను పోల్చదగినవారు కారు. ప్రధాన కాపరి క్రింద పెద్దలు “కాపరులు”గా సేవ చేయుచున్నట్లుగా మనము చూసియున్నాము (హెబ్రీయులకు 13:17; 1 పేతురు 5:1, 4).

ఈ సూత్ర గీతము **నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమును** గురించిన భావనను కలిగియుంది. హెబ్రీయులకు వ్రాసిన ప్రతికలో చెప్పబడియున్న దాని అంతటి సంక్షిప్త సారాంశము, కనీసం దాని అతి గొప్ప చర్చినీయాంశమైయున్నది. “నిత్యుని” రక్తము యొక్క శక్తి, దేవుడు ఏమి ఆశిస్తున్నాడో దానిని చేయడానికి మనలను పరిపూర్ణముగా సంసిద్ధము చేయును. దాని తాత్కాలిక స్వభావము వలన పాతనిబంధన దీనిని సాధించలేక పోయినది. క్రీస్తు రక్తము చేత ప్రారంభించబడిన నిబంధన (మత్తయి 26:28) వాస్తవానికి అన్ని కాలలకు, లేక “నిత్యమైనది.”

**తన దృష్టికి అనుకూలమైనదానిని మనలో జరిగించుచు, ప్రతిమంచి విషయములోను తన చిత్తప్రకారము చేయుటకు మిమ్మును సిద్ధపరచుట** దేవుని చిత్తమైయున్నది. మనము విధేయులైనప్పుడు, ఏమీ చేయుటకు సిద్ధపరచిబడియున్నామో దానిని చేయుటకు దేవుడు మనలో కార్యసాధకము చేయుము (చూడు ఫిలిప్పీయులకు 2:12, 13). "ప్రతి సత్కార్యమునకు" (2 తిమోతి 3:16, 17) సిద్ధపడి ఉండాలని లేఖనములు కూడా మనకు చెప్పుచున్నవి. ఆయన చిత్తమునకు అనుకూలంగా ఏమీ చేసినను దాని నిమిత్తమై దేవునికి మహిమ చెల్లించాలి. ఆ మహిమను సంఘము ద్వారాను మరియు క్రీస్తు యేసు ద్వారాను చెల్లించబడుతుంది (ఎఫెసీయులకు 3:21). దేవుని కార్యము మానవుని పనిని సాధ్య పరచును,[54] కాని దేవుని కృపకు విధేయతతో కూడిన మానవుని స్పంధన కూడా అవసరమైయుంది. మనకు అవసరమైన ప్రతి "మంచిని" మన దేవుడు అనుగ్రహించును. చెడు ఉద్దేశముతో దుష్టుల చేత చెడు కలిగే సంధర్భాలలో కూడా దేవుడు "మంచిని" వ్యాపింపచేయును (రోమీయులకు 8:28).

20, 21, వచనములలో, దేవునికి చేయు ప్రార్థన, మనలోను మనద్వారా సమస్తమును సాధించడానికి అవసరమైన దానిని విశ్వాసులకు కలుగజేయుట వలన **యేసు క్రీస్తు ద్వారా** ఆయనను మహిమపర్చబడుచున్నాడు. తండ్రి మహిమపర్చబడియునట్లుగా, కుమారుడు కూడా మహిమపరచబడాలి (యోహాను 17:5). ఈ చివరి సారిగా **మహిమకలగును గాక** అనునది క్రీస్తుకు చెల్లించిన దైవస్తుతియైయున్నది. ఎఫెసీయులకు 3:21లో చెప్పబడినట్లుగా, "క్రీస్తునందు, సంఘము ద్వారా" దేవునికి మహిమ చెల్లించబడాలి. ఇది హెబ్రీ పత్రికలో సూచించునట్లుగా, క్రీస్తుకు చెల్లించవలసిన మహిమను నిరోధించుటలేదు. **ఆమెన్** అనేది అసాధారణమైనది, కాని ఇవ్వబడిన[55] సత్యాలను బలపరచే ఆత్మ యొక్క విధానమైయుండవచ్చును.

**వచనము 22.** యూదా మతానికి సంబంధించిన బలమైన వాఙ్మూలములు ఈ పత్రికలో ఇవ్వబడ్డాయి, అందువలన **ఈ హెచ్చరిక మాటలను సహించుడని** చదువరలు కోరబడ్డారు. అంటే దానిలోని ప్రతి మాటను లక్ష్యపెట్టాలి, కేవలం దీర్ఘకాలం సహించుట మాత్రమే కాదు. "హెచ్చరిక" అనే మాటలో ఆదరణ (2 కొరింథీయులకు 1:3–7) మరియు బుద్ధిచెప్పుట ("ప్రోత్సహించుట"; అపొస్తులలు కార్యములు 15:31) కలిసియున్నవి. "హెచ్చరిక మాటలు" (*paraklēsis*) అనే పదజాలం ఈ పత్రికను ఒక రకమైన ప్రసంగముగా, ధర్మోపద్దేశముగా చిత్రాకరించుచున్నది (అపొస్తలుల కార్యములు 13:15). అదే పదము బహిరంగ ప్రసంగము (1 థెస్సలోనీకయులకు 2:3) చేయుటను లేక ఒక స్థానిక సంఘములో ఉపదేశించుటను సూచించుటకు వాడబడినది (రోమీయులకు 12:8; 1 తిమోతి 4:13). ఈ పుస్తకమంతటిలోని హెచ్చరికులు ఈ భావనను బలపరుస్తున్నాయి (చూడు, 2:1–3; 3:12–14; 4:11, 14; 5:11–6:8; 10:19–25; 13:1–17).

"పత్రిక" (**వ్రాసియున్నా** సందేశము, *epistellō*), లేక ఉత్తరము, ఒక ప్రసంగానికి సంబంధించిన లక్షణములను కలిగియున్నది.[56] ఈ పత్రికనంతటిని చదువుటకు ఒక గంట[57] మాత్రమే సరిపోయినప్పటికిని, హెబ్రీ పత్రిక ఒక పత్రికగా ఉండుటకు అతి పెద్దదిగా ఉన్నది. ఇది మొదటి శతాబ్దములోని ప్రసంగాలు ఎంత దీర్ఘంగా ఉంటాయో తెలియజేయుచున్నది. అపొస్తలుల కార్యములు 20 అధ్యాయములోని పౌలు ప్రసంగము

ఒక మినహాయింపయైయున్నది, అది అర్థరాత్రి వరకు కొనసాగినది. త్రోయలో ఉన్న సహోదరులకు అతని చివరి ప్రసంగమై ఉంటుందని అతడు తలంచాడు కాబట్టి అది ఒక ప్రత్యేకమైన ప్రసంగమై ఉన్నది.

**వచనము 23.** పౌలు పత్రికలలో **తిమోతి** చెరను గురించి ప్రస్తావించబడలేదు, గాని అపొస్తులులతో సన్నిహితముగా తిరిగి వారితో సహవాసము చేసినవాడైన యితను చెరసాలలో ఉన్నవానిని ధర్శించుటకు వెళ్లి తన స్వంత కాపుదలను ప్రమాదములో పెట్టుకున్నాడనములో సందేహములేదు. **విడుదల** (*apoluō*) అను మాటకు "విడిచిపెట్టు," "ఒక పని మీద విడిచిపెట్టి దూరముగా వెళ్ళుట" అనే ఈ వాక్యములో ఉన్న అర్థానిచ్చుచున్నది లేక కనీసము ఎవరో ఒకరికి ఒక "క్షమాపణ"ను చెప్పు అర్థమిచ్చుచున్నది (మత్తయి 18:27; చూడు లూకా 6:37). తిమోతి తెలియని ఒక జైలునుండి విడుదల పొందియున్నాడనే భావమును యిచుచ్చున్నది.[58] పౌలుతో ఉన్న సంబంధమును బట్టి, "తిమోతి" ఒక నూతనమైన "తెగకు" చెందినవాడని యెచ్చి బంధింపబడియుండవచ్చు; కాని, రోమా పౌరత్వము లేకుండెను, పౌలు కలిగి ఉన్న హక్కులు కలిగి ఉండలేదు. తిమోతి రోముకు ప్రమాదకారి కాదని జైలు అధికారులు నిర్ణయించి విడుదలు చేయుటకు ముందు అతడు ఎంతకాలము జైలు జీవితము గడిప్పాడు? (చూడు 2 తిమోతి 1:7) నిశ్చయముగా, "శీతుకాలము రాకమునుపు నీవు వచ్చుటకు ప్రయత్నము చేయుము" (2 తిమోతి 4:21ఎ) అనే పౌలు మాటకు విధేయుడైయ్యాడు. ఇక్కడ ఇవ్వబడిన వ్యక్తిగత సమాచారము హెబ్రీ పత్రికకు సంబంధించిన రచయిత పౌలు అయి ఉంటాడనే దానికి ఆస్కారముగా వినియోగింపబడియున్నది. తిమోతికి పౌలుకన్నా సన్నిహితులుగా మరొకరు ఎవరు లేరు. ఒక యూదా శ్రోతను కలిగియుండుట, ఆ విధమైన అధిక స్తోత్రమును పట్టుకొనియుండడానికి రచయతకు మాటలు అందించి ఉండవచ్చును, అది ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రికలోని (2:19–24) సగము యూదుడైన సహోదరుని మీదే ఆ భాద్యాత ఉన్నది. ఈ పత్రిక అంతటిలోను తిమోతి ఒక్కడు మాత్రమే పేరుపెట్టి పిలువబడియున్నాడు.

**వచనము 24.** ఈ పత్రిక సంఘపెదలకు లేక సంఘాలను ఉద్దేశించి వ్రాయబడి ఉండలేదు, గాని దాని సభ్యులకు సంబంధించిన ఒక వర్గానికి వ్రాయబడినది. రచయిత మరలా యూదామతములోనికి కొట్టుకొనిపోత్తున్నావారిని నిరోధించడానికి ప్రయత్నము చేస్తున్నాడు. ఈ సహోదరులందరు (వారియొక్కా) **మీ పైని నాయకులైనవారికందరికిని** రచయత చెప్పిన దయాపూర్వక కృతజ్ఞతా హెచ్చరికలను బట్టి, శుభవందనములు చెప్పబద్ధులైఉన్నారు. ముందటి యూదా యాజకులతో కూడిన ఈ వర్గము సంఘములో ఉన్నట్లయితే, (అపొస్తులుల కార్యములు 6:7), వారు, సాధారణ ప్రజానీ కానికి చెందియున పెద్దలను గౌరవించడము కష్ట సాధ్యమైఉంటుంది (ఉండవచ్చు). వారు "తమనాయకులుకు" (*hēgeomai*), వారి "అధికారము" (పాలన)కు "విధేయతు" చూపవలసిన అవసరతగలవారైయున్నారు (13:17; ASV). *Hēgeomai* అనే పదము నడిపించుటకు లేక ఆజ్ఞాపించుటకున్న అధికారము అని వివరించుచున్నది. అటువంటి అధికారమునకు సమ్మతించడము గొప్పవంశానినిచెందినవారుగా భావించు కొనే యాజకులకు చూడడానికి నీచముగా నడుకోవడము అనిపించవచ్చును. వారు ప్రత్యేకించబడిన "నాయకులు" మరియు మిగతా తమ వ్యక్తిగత సంబంధులకు మాత్రమే

వందనములు చెప్పి పలకరిస్తారు. ఇది సంఘనాయకుల విషయములో చేయుట కనేసం "సిగ్గుగా"కూడ వారు భావించి ఉంటారు. సంఘములో పైవిచారణ కర్తల నాయకత్వానికి విధేయత చూపడము, వారిని అనుసరించడము అనేది క్రైస్తవునికి ఒక ఆత్మసంబంధమైన విధేయత, నిజమైన మార్పును చూపిస్తుంది.

అదే విధముగా వారు క్రైస్తవులైన **పరిశుద్ధుల కందరికిని** వందనము చెల్లించవలసినవారైయున్నారు. రోమీయులకు 16:16లో పౌలు ఆజ్ఞాపించినట్లుగా వారు చేయబద్ధులైయున్నారు. అతడు "క్రీస్తు సంఘములన్నిటినుండి" ఆ విధముగా వందనములు పంపించియున్నాడు. పరిశుద్ధులు చాల కాలముగా చనిపోయిఉంది జీవించుచున్నా ప్రజలైయున్నారు గాని వారు సంపన్నులైన వ్యక్తులు కారు అను విషయము స్పష్టమైయున్నది. క్రైస్తవులు ప్రభువునందు నిద్రించిన పరిశుద్ధులకు గాని వారి నామమునగాని వారి ద్వారాగాని ప్రార్థన చేయకూడదు.

**ఇటలీవారు మీకు వందనములు** అనగా "ఇటలీలో ఉన్నవారు" లేక "ఇటలీకి చెందియున్నవారు" రచయితతో మరొక ప్రదేశములో ఉన్నవారునుండి అని అర్థమిచ్చుచున్నది. ఈ మాటల సముదాయమునుండి రచయత ఉన్న ప్రదేశము ఖచ్చితముగా నిర్ధారించబడియుండలేదు; కాబట్టి అత్యధికమైన అనువాదములు మూల మాటలకు అస్పష్టముగా ఉన్నాయి.[59] వారి స్వదేశమునుండి ఇతర దేశాలకు వందనములు పంపించిన ఇటలీ క్రైస్తవులకు ఇది ఒక తగినటువంటి పేరుగా ఉంటుంది. ఈ పద జాలము చాలా దూరంగా ఉన్న పత్రికను పొందివారికి ఇటలీ సహోదరుల వందనములకు ప్రాతినిధ్యం వహిస్తుంది. వీరిరువరు ఒకరునొక్కరు కలుసుకొన్నవారు కారు.

**వచనము 25. కృప** అనే పదము కొరకు *charis* అను మాట వాడబడినది. క్రైస్తవుల ఉత్తర ప్రత్యుత్తరాలలో ఇది యొక సాధారణమైన దీవెన వచనముగా ఉన్నది, మరియు పౌలు[60] ఉత్తరాలలో ఇది ఒక ప్రత్యేకమైన వందనములు తెలుపు సాంప్రదాయ విధానముగా ఉన్నది. పత్రికను పొందిన వ్యక్తి మీద పరలోక సంబంధమైన ఆశీర్వాదములు ఇవ్వబడుట కొరకు ఇది యొక అభిలాషమైయున్నదని తెలియచేయబడినది. కేవలము అలవాటుగా చెప్పు వందనము కంటే శ్రేష్ఠము, ఈ ఆశీర్వాదము తరచుగా అపొస్తలుల అధికారముతో వచ్చినది. దేవుని కృప ప్రతి ఒక్కరికి అత్యధికముగా అవసరమైయున్నది. యూదా క్రైస్తవులు ఎదుర్కొంటున్న శ్రమల వలన, ఈ ఆశీర్వాదము ప్రత్యేకముగా అవసరమైయున్నది.

## అన్వయము

### మన సహోదరి సహోదరుల ప్రేమను అభ్యాసించుట (13:1)

"నా సహోదరుడు ఎవరు?" అనేది నీతిబాహ్యమైన, చట్ట విరుద్ధమైన లేక అసాధారణమైన ప్రశ్నకాదు. "నా పొరగువాడు ఎవరు?" (లూకా 10:29-37) అని ధర్మశాస్త్రోపదేశకుడు అడగిన ప్రశ్నకు యేసు సమాధానమిచ్చాడు, అయితే ఆయన దానికంటే ఎక్కువగా చేసాడు. "నేను ఎవరికి సహోదరుడుగా ఉండాలి?" అనే అడగి ఉండే ప్రశ్నకు ఆ మనిషికి సమాధానము చూపించాడు. "సమరయులను ద్వేషించేలా, నీవు ద్వేషించు మానవులందరిని" అనేది సమాధానమైవుంటుంది. సహోదరుని ప్రేమ పొరుగింటివాడైయుండుటకంటె అధికమైనది; ఇది క్రీస్తుయేసునందు నమ్మకముగా ఉన్న

తన సహోదరులందరి యెడల కలిగియుండవలసిన ఒక ప్రత్యేకమైన ప్రేమయైయున్నది.

మనము సరియైన రీతిలో ప్రేమించడము అభ్యసిస్తున్నట్లయితే, సహోదరీ సహోదరులందరిని ప్రభువుకు విశ్వాస పాత్రులుగా ఉన్నట్లు మనము దృష్టించగలము, కాని వారు తమ్మునుతాము మరొక విధముగా నిరూపించుకొకుంటే. ఇతర వ్యక్తిని ఒక విశ్వాసియైన సహోదరుడుగా ఎంచడము మానుకొనడములో మనము జాగ్రతగా బాహాటముగా ఆలోచన చేయాలి. "అతడు ఒక బలహీనుడైన సహోదరుడా?" అని మనము అడగవలసి ఉన్నది, అలాగైతే, అతనిని నొప్పించకుండా మరియు అతడు తొట్రుపడేలా చేయకుండా, మనము అతని యెడల అతిజాగ్రత్తగా వ్యవహరిస్తూ, విశ్వాసమునుండి పడిపోకుండా ఉండడానికి మనవంతు కర్తవ్యాన్ని నిర్వహించాలి (1 కొరింథీయులకు 8:12, 13).

క్రీస్తు శరీరమును విభజించడము అతని ఉద్దేశముగా ఉంటే అతనినుండి తొలగిపోవలసినదని లేఖనములు ఉపదేశిస్తున్నాయి (తీతు 3:10, 11; 2 థెస్సలోనికయులకు 3:6). తీతు 3:10లోని "మత భేదమునకు కలిగించు మనుష్యుడు" అను మాట కొరకైన *hairetikos* (heretic) అను పదము విభేదములు మరియు విభజనలను కలిగించుడానికి కారణ భూతుడగుచున్న ఒక మనుష్యుని గురించి తెలియజేయుచున్నది. ఇతరుల మీద తన అభిప్రాయమును ప్రయోగించి బలవంతపెట్టిడానికి యత్నిచే వ్యక్తి సహోదర సహవాసాన్ని అంతము చేయగలడు. అటువంటి వ్యక్తిని సహోదర ప్రేమను అభ్యసించాలని ఆశించే సంఘమనే శరీరము సహించలేదు.

**ఖైదీలకు సంబంధించినది (13:3)**

చెరశాలలో ఉన్నవారిని పరామర్శించడము ఒక సంతోషకరమైన సంగతి కాదు కాని అది ప్రభువుచే ఆజ్ఞాపించినది. మనము ఇతరులకు సేవచేస్తున్నట్లుగానే, క్రీస్తుకు సేవ చేయుచున్నాము (మత్తయి 25:36, 43). "చట్టమును అతి క్రమించే ప్రజలతో ఏకిభవించకుండానే నేను చాలినంత కష్టాలు పొందుతున్నాను" అని కొందరు తలంచుచుంటారు. మన శ్రమలను జయించుడానికి అతి శ్రేష్ఠమైన మార్గము, ఇతరులకు సహాయము చేయడమేనే దానిమీద మన దృష్టి సారించడము అనే విషయాన్ని గుర్తుంచుకొవాలి.

నేను సేవ చేస్తున్న సంఘములో, సమీపములో ఉన్న జైల్లో దాదాపు వెయ్యిమంది బాప్తిస్మము పొందియున్నారు. పట్టణానికి బయటవున్న జైల్లో ఈ సేవా పరిచర్య వలన వారానికి ఇద్దరు లేక ముగ్గురు సరాసరి బాప్తిస్మము పొందుచున్నారు, మరియు అటువంటి పరిస్థితులలో ఒక్క ఆదివారముననే పంద్రెండు ముంది బాప్తిస్మము పొందుచున్నారని వినుటలో ఆశ్చర్య మేమి లేదు. ఆ సహోదురను గురించి మనస్సుకు హత్తుకొనునట్లు చెప్పడానికి నేను ప్రయత్నిస్తూ ఉన్నాను; కాని ఆదివారము మధ్యహ్నాన ఆరాధన సేవ ముగిసిన తర్వాత నేను, వారు వెనుక నిలిచియుండవలసినవారై యుండగా, విడిచి వెళ్ళాను. "వారితో బంధించబడి యున్నట్లు ఉంటే, ఆ ఖైదీలను జ్ఞాపకము చేసుకొనుట" ఎంత బాధగా ఉంటుందోకదా!

**వివాహము దేవుని చేత నియమించబడినది (13:4)**

దేవుడే వివాహమును నియమించాడు (ఆదికాండము 2:20-24). నరుడు ఒంటరిగా

ఉండుటను దేవుడు “మంచిగా” ఎంచలేదని (ఆదికాండము 2:18) చెప్పబడియున్నది. మరియు ఆయన సాటియైన సహాయమును చేసాడు. “సాటియైన సహాయము” (‘*ezer*) అను పదము సహచారణి అనే దానికంటె శ్రేష్ఠమయినదని సూచిస్తుంది; మానవునిలో లోపముగా ఉన్న దానిని స్త్రీ సంపూర్తిచేయడానికి అందిస్తుది అని వివరణనిచ్చుచున్నది. పురుషుని, స్త్రీని నిర్మించి వారిని ఏకము చేయుటవలన, దేవుడేమి చేస్తున్నాడో ఆయనకు తెలియును, వారిద్దరు తరచుగా రెండు వ్యత్యాసముగల నైపుణ్యములను కలిగియున్నారు, మరియు వారి యొక్క భాగాలు రెండు కలసి ఒక సంపూర్ణతను (భౌతికముగా “ఏక శరీరము” మాత్రమే కాక) ఒక సంపూర్ణతను కలుగజేస్తుంది.

ఇద్దరు పురుషులుగాని ఇద్దరు స్త్రీలుగాని ఒకరి భౌతికమైన లేక మానసిక అవసరతలను ఒకరినొకరు పరస్పరము తీర్చు కొనగలము అని ఆలోచించడము హాస్యాస్పందముగా ఉండును, నిశ్చయముగా, వారు పిల్లలను కలిగియుండలేరు లేక పిల్లల అవసరతలను తీర్చలేరు. స్వలింగ సంపర్కుల కలయికను “వివాహము” అని పిలచుట తరాలనుండివస్తున్న జ్ఞానమునకు విరుద్ధముగా ఉంటుంది మరియు దాని స్వంత అజ్ఞానమును బట్టి నిశ్చయముగా అది విఫలమగును. ప్రాచీనకాల ప్రపంచములో సొదోము అవినీతి దాని నివాసులను, ఆ పట్టణము వినాశనమగుటకు, తుడిచిపెట్టుకొనిపోవుటకు దారి తీసినది. స్వలింగ సంపర్కుల విధానాలు స్వభావసిద్ధమైనవా లేక అభివృద్ధిచెందియున్నవా అనే ప్రశ్నతో బైబిలుకు సంబంధము లేదు; అది అటువంటి కార్యములు చేయుట పాపము అని తెలియజేయుచున్నది. స్వలింగ సంపర్కులకు, విజాతి సంపర్కులకు స్వయం నిగ్రహము లేకపోవడమనేది సమస్యగా ఉన్నది.

కొంత మంది ఆత్మీయ ఉద్దేశముతో ఒంటరిగా జీవించడానికి ఇష్టపడితే లేక అనేక ఇతర కారణముల కొరకు ఒంటరిగా ఉండ ఉద్దేశించవచ్చును. ఒంటరిగావున్న ఒక వ్యక్తి దేవునికి మరియు మానవునికి సేవ చేయడములో గొప్ప తృప్తితిని పొందును. దేవుడు వివాహమును ఉద్దేశించి కోరుకొనినట్లుగా, వివాహము ద్వారా పొందగలిగే అద్భుతమైన ఆనందాన్ని, ఫలితాలను విఫలమైన వివాహాల విచారకరమైన సంఖ్య నిరాశపరచలేదు, లేక అది ఇంకను దేవుని సంకల్పము కాదు అని అగౌరవపర్చలేదు. వివాహము అనేది ఒక రకమైన బానిసత్వము అని భావించేవారు వివాహములో దేవుడు ఏర్పాటుచేసిన స్త్రీ పురుషుల మధ్యనున్న పరస్పర ప్రేమ పూర్వకమైన, అంగీకారమైన సంబంధమును గుర్తించలేరు. అదే సమయములో, ప్రేమించి చేసుకొనే వివాహము శ్రేష్ఠమైనదని ఎవరైన ఆలోచన చేసినట్లయితే, అది పొరపాటే. చాల పని జరగవలసియున్నది – దేవుని పథకంపై కాదు, అయితే అందులో పాల్గొనిన ఇద్దరి అభివృద్ధి కొరకు పని చేయాలి. సహజసిద్ధమైన స్వార్థము మీద కార్యసాధన చేసే దాని కంటె, వారు ఒకరి అవసరతలు మరొకరు అర్థముచేసుకొని సర్దుబాటు చేసుకొనవలసియున్నది. విఫలమైన వివాహములకు స్వార్థమే ప్రధాన కారణమైయున్నది.

పరిత్యాగ పత్రిక వలన వివాహము అగౌరవపర్చబడుచున్నది. దేవుని దృష్టికి వివాహానికి అంతము మరణమేగాని మరేదికారాదు. భర్తలు భార్యలను ప్రేమింపవలెనని ఆజ్ఞాపించబడియున్నారు, మరియు భార్యలు వారి భర్తలను ప్రేమింపవలెనని ఆజ్ఞాపించబడియున్నారు (ఎఫెసీయులకు 5:25; తీతు 2:3, 4). వివహము ఘనమైనదని

ఎంచు ప్రతీవాడు దేవుని గౌరవిస్తున్నాడు, అందుకు సరిపడిన కారణము, అది ఒక దైవికమైన వివాహముగా కాపాడుకొనుటకు తలంచుచున్నాడు.

**వేశ్యాసంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును (13:4)**

"వివాహము ఘనమైనది" అది గొప్ప విలువగలిగినదిగా భావించబడినది మరియు దేవుని దృష్టికి కూడా విలువగలిగినదైయున్నది. దానికి భిన్నముగా, వివాహము కలిగించని లైంగిక సంపర్కమును లేఖనములు అంగీకరించుటలేదు. వివాహమునకు వెలుపల పానుపు ఏ విధముగాను ఘనమైనది కాదు. కాబట్టి, అటువంటి జీవితము క్రైస్తవుల చేత గౌరప్రథముగా భావించబడదు అనే విషయాన్ని మనము గ్రహించవలసియున్నది. అటువంటి సంబంధము హానికరమైనది, మరియు అట్టి జీవిత విధానము దేవునికి విలువైనదిగా ఉండనేరదు. వాస్తవానికి, 1 థెస్సలొనీకయులకు 4:1–8లో అట్టిది ఖండించబడియున్నది. అప్పటి సాధారణ సమాజమునకు భిన్నముగా ఆది సంఘము శ్రేష్ఠమైన నైతిక ప్రమాణము గలదైయున్నందున సంఘము విశిష్టతగలదైయుండెను.

శ్రమ - శరీరకమైన, మానసిక ఉద్వేగముతో కూడిన - లైంగిక పాపాలకు సంబంధించిన సహజమైన పర్యావసానమై ఉంటుంది. మనము నీతిమంతులుగా జీవించాలని మరియు అవినీతిపరులుగా ఉండకూడదనే ఉద్దేశముతోనే దేవుడు మనలను సృజించాడు. ప్రతి శరీర సంబంధమైన పాపము ఏదో రకమైన బాధకు గురిచేస్తుంది.

ఉదాహరణకు, పొగత్రాగుట శ్వాస వ్యవస్థకు లేక హృదయానికి హాని కలుగుజేస్తుంది, మద్యమును సేవించుటవలన కాలేయము వ్యాధిగ్రస్తముగుటకు దారితీస్తుంది, మరియు వ్యభిచారము, ఒకని లైంగిక అవయవములు syphilis మరియు gonorrhea వంటి సుఖవ్యాధులవలన వ్యాధిగ్రస్తమై పాడైపోయే పరిస్థితి సంభవిస్తుంది. ప్రకృత్తి యొక్క ప్రతిచర్యను బట్టి వ్యక్తులు బాధకరమైన పర్యావసానాలను అనుభవించవలసినవారై ఉండవచ్చును. "శరీరేచ్ఛలను బట్టి విత్తువానికి" దేవుడు వీటిని పంటగా యిచ్చాడు (గలతీయులకు 6:7, 8). వాస్తవానికి, ఒక మనుష్యుడు వ్యభిచారము జరిగించినప్పుడు తన సొంత శరీరమునకు విరోధముగా పాపము చేస్తున్నాడు (1 కొరింథీయులకు 6:18). అనేకమైన లైంగిక భాగస్వాములను కలిగి ఉండడానికి ఈ శరీరము నిర్మించబడి ఉండలేదు, ఒకరి తర్వాత ఇంకొరితో సాంగత్యము చేయుటకు గాని, కొన్ని మత సంబంధమైన తెగల వలన బహు భార్యత్వము కలిగి ఉండటానికి గాని ఈ శరీరము నిర్మించబడలేదు. అటువంటివి నిత్య సంతోషాన్ని తీసుకొనిరాలేవు.

**దేవుడు మనలను విడిచి పెట్టడు (13:5, 6)**

దేవుడు మనలను ఎన్నడును విడిచి పెట్టడు అను ఆదేశ వాక్యము ఆదికాండము 28:15మీద ఆధారపడియున్నది; మరియు ద్వితియోపదేశకాండము 31:6; యెహోషువ 1:5; 1 దినవృత్తాంతములు 28:20లను కూడా ఆధారము చేసుకొనియున్నది. సమస్యలు అత్యధికమైనట్టు కనిపించినప్పుడు మన జీవితాలు దూరమవుతున్నాయని కొన్ని సార్లు అనుకుంటాము, అనవసరమైన నేరారోపణలను ఎదుర్కొంటున్నప్పుడు, లేక తీవ్రమైన మానసిక బాధకు గురియైనప్పుడు, జీవితము చీకటిగాను, నిరుత్సాహముగాను కనిపించవచ్చును. సలహా ఇచ్చుటకు, సహాయము చేయుటకు క్రైస్తవ స్నేహితులకు ఇదే

సరియైన సమయము. దేవుడు అటువంటి స్నేహితులద్వార కార్యమును జరిగించగలడు.

దేవుడు నీతో లేడని అనుకొన్నప్పుడు, ఆయన నీకు సమీపంగానే ఉంటాడు. నీవు ఊహించలేని విధముగా నీ పరిస్థితులలో పని చేస్తూ ఉంటాడు. ఆలోచనలు తరచుగా తప్పుగానే ఉంటాయి. మనము సమస్యలతో పోరాడుతున్నప్పుడు, మనము నమ్మకమైన విశ్వాసముతో ముందుకు వెళ్ళాలి, హెబ్రీయులకు 13:5, 6లోని ఉన్న వాక్యమందు విశ్వాసముంచుతూ, సమయోచితమైన సహాయము కొరకు ప్రార్థించాలి.

కష్ట సమయాలను ఎదుర్కొనడానికి సిద్ధపడుటకు, మనము లేఖనాలను యిలా కఠస్థం చేయుటకు సమర్పించుకోవాలి:

> దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునైయున్నాడు
> ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు
> కావున భూమి మార్పునొందినను,
> నడిసముద్రములలో పర్వతములు మునిగినను (కీర్తనలు 46:1, 2).

**భయపడని నమ్మకము (13:6)**

విశ్వాసము వలన అనుగ్రహించబడిన ధైర్యముతో కూడిన నమ్మకముతో "మనుష్యులు నాకేమి చేయగలరు?" (కీర్తనలు 118:6బి) అని ఒకడు అడుగవచ్చును. ఎవడును మనకు శాశ్వతమైన హానిని చేయలేడు, ఎందుచేతనంటే దేవుడు మనతో ఉంటాడు గనుక. ఈ సత్యముందున్న విశ్వాసముతో, మనుష్యుడు ఏమి చేయగలడో అనే దానిని గురించిన భయమును మనము జయించగలము. లేఖనములలో బోధింపబడినవాటిని ఎవరైతే తమ జీవితాలను పాలించడానికి అనుమతిస్తారో వారికి దేవుని శక్తి మరియు సమాదానము అందుబాటులో సిద్ధముగా ఉంటాయి.

**కార్యము ముందుకు కొనసాగించబడుతూ ఉంటుంది (13:7)**

మంచివారు మరియు విధేయతగలిగి సేవ చేస్తూ నడిపించేవారు ఎల్లప్పుడు మనుష్యుల సంఘమునకు కావాలి. Westminster Abbeyలోని ఒక స్మారక ఖనిజ పలకమీద John Wesley గౌరవార్థ ఈ మాటలను వ్రాసాడు: "దేవుడు తన పనివారిని పాతిపెడుతున్నాడు, కాని తన పనిని కొనసాగిస్తూనే ఉన్నాడు." మన చిన్నతనమునుండి ఉన్నతమైన స్త్రీ, పురుషుల మాదిరిని అనుసరించడము వలన మనము శ్రేష్ఠమయిన యౌవనస్తులుగా ఉన్నాము. నా తల్లిదండ్రులు ఎల్లప్పుడు, గౌరవనీయులైన మనుష్యలను, నేనున్న స్థానిక సంఘములోని, పెద్దలను మరియు ఉపదేశకులను నా ముందు మాదిరిగా ఉంచియున్నారు. ఏది ఏమైనా, మనుష్యులు కొన్ని సమయాలలో మనలను నిరుత్సాహపరుస్తారు. సంఘ నాయకులు కూడా విశ్వాసాన్ని విడిచిపెట్టినవారుగా ఉంటారు. మనుష్యుల బలహీనతలను బట్టి నిరుత్సాహ పడకూడదు. మనలను ఎన్నడూ అపజయపాలు చేయని లేక ఆయన సూత్రాలను విడిచిపోకుండునట్లు చేయు యేసుక్రీస్తు అనే గొప్ప మాదిరి యెద్దకు 8 వచనం నడిపిస్తుంది.

**"యేసు క్రీస్తు నిన్న, నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు" (13:8)**

"యేసు క్రీస్తు నిన్న, నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు" (వచన 8). "ఆయన

బైబిలు కాలములో అద్భుతాలను చేసియున్నాడు; ఆయన ఇప్పుడు కూడా ఒక్కటే రీతిగా ఉన్నట్టయితే, ఈ నాడు కూడా అదే విధముగా చేస్తాడు" అని కొందరు ఈ వాక్యాన్ని వాదించడానికి ఉపయోగిస్తారు. అలా చెప్పడానికి ఇది సరియైన కారణము కాదు. ఎందుచేతనంటే, ఈ వాక్యాము ఆయన నేడు కూడా అదే వ్యక్తి, అదే స్వభావము గలవాడైయున్నాడని భోదిస్తున్నది. ఆయన మన సంక్షేమము విషయములో అదే కోరిక కలిగియున్నాడు మరియు మన ఆత్మలను కాపాడుటకు అదే శక్తి కలిగియున్నాడు. ఆయన భూసంబంధమైన సేవ చేయు దినములలో చేసినట్లుగానే ఇప్పుడు కూడా చేస్తున్నాడు అని ఈ వాక్యము ఏ విధముగాను తెలియజేయడము లేదు.

ఇప్పుడు కూడా యేసు కొన్ని చాపలను, రొట్టెలను తీసుకొని, తక్షణమే వాటిని ఆహారముగా మార్చి ప్రపంచములోని ఆకలితో ఉన్న లక్షల ప్రజలను పోషించడానికి పంచిపెట్టగలడా? (చూడు మత్తయి 14:15–21; మార్కు 6:34–44; యోహాను 6:5–13). ఆయన ఒక్క క్షణములో నీటిని ద్రాక్షరసముగా ఇప్పుడు మార్చుతాడా (యోహాను 2:1–10)? మాట మాత్రము చేత ఆయన మట్టినుండి మానవుని ఇప్పుడు కూడా చేస్తాడా (ఆదికాండము 2:7)? మృతులలోనుండి వ్యక్తులను లేపుతాడా? (చూడు లూకా 7:11–15; 8:49–55) వాస్తవముగా యేసు భూమిమీద ఉన్నప్పుడు చేసినట్లుగా ఇప్పుడు కూడ అదేలాగు చేయడు.

**సత్యమైన బోధను నమ్మడములో ప్రతి ఒక్కరికి బాధ్యత ఉన్నది (13:9)**

ప్రతి ఒక్క క్రైస్తవుడు తన హృదయములో విశ్వాసమును స్థిరముగా ఉంచుకొనుటయందు బాధ్యత కలిగి ఉండవలసినవాడైయున్నాడు. హెబ్రీయులు వారికి హాని కలిగించు ఉపదేశములకు చెవియోగ్గియున్నారు. అబద్ధబోధకులు శాపగ్రస్తులవుతారు (గలతీయులకు 1:8, 9). కాని, దేవుని వాక్యపు వెలుగులో ప్రతి క్రొత్త ఉపదేశమును వినువాడు పరిశీలన చేయవలసిన బాధ్యత గలవాడైయున్నాడు (అపొస్తలుల కార్యముల 17:11; చూడు 2 తిమోతి 2:15). ఈ విధముగా చేయుటలో మనము విఫలులమైనట్లయితే మనము "కృపద్వారా బలవంతులను కాలేము" (వచనము 9). ఆత్మీయ పరిపూర్ణతకు ఇది అత్యవసరమైయున్నది. మనము ఆత్మీయ అభివృద్ధిని పొందుటకు మరియు తప్పిపోకుండుటకు దేవుని వాక్యమును నేర్చుకొనుట మన బాధ్యతయై యున్నది (1 పేతురు 2:1–3; 2 పేతురు 3:18).

**సహవాసము (13:9)**

కొందరు యూదలు యెరూషలేమునుండి వచ్చువరకు పేతురు అన్యజనులతో కలిసి తిన్నాడు, వారు వచ్చిన తర్వాత తినుటకు వెనుదిరిగాడు. ఈ విధమైన వేషధారణవలన పేతురు అపరాధిగా తీర్చబడ్డాడని పౌలు చెప్పియున్నాడు (గలతీయులకు 2:11–21). "పవిత్ర"మైన ఆహారమును మాత్రమే తినాలి అనే భావన యూదులలో జీర్ణించుకొని పోయినదని పేతురుకు తెలుసును, కాని తన చర్యవలన తన సహోదరులను ఆశ్చర్యపరిచింది; కొర్నేలి, మరియు అతని ఇంటివారు మార్చు చెందిననాటినుండి వారు అన్యజనులతో ఉండివుండలేదు (అపొస్తలుల కార్యముల 10:1–11:18). పేతురు ప్రవర్తన నూతనమైన అన్యులైన క్రైస్తవులకు ఎంత నాశనమును తెస్తుందో పౌలు చూసాడు, అందు చేత అతడు పేతురు రాజీపడిన దానిని తీవ్రముగానే గద్దించాడు, అతడు నిలకడగా ఉన్న

యెడల, అటువంటి యూదా ఆచారలను క్రైస్తవులపై బలవంతముగా ఆచరించ కొరేవారిని నివారించుటలో ఒక శక్తివంతమైన ప్రభావమును చూపించి ఉండేవాడు. “పేతురు ప్రభువుకు ఒక ముఖ్యమైన బోధకుడు అయినట్లయితే, అన్యులతో కలిసి ‘అపవిత్రమైన’ ఆహారమును తిని ఉన్నట్లయితే, అదే విధముగా చేయుటకు మనము కూడ మార్పుచెందాలని” వారు చెప్పియుండేవారు. అన్నపానములను గురించిన నియమాలు “సంస్కరణకు సంబంధించిన కాలము” వచ్చువరకు మాత్రమేనని 9:10లో మనము చదివియున్నాము. సంఘములోని యూదులకు ఆ సమయము వచ్చియున్నది.

నెమ్మదిగా వెళ్ళు కొన్ని సమయాలు కలవు మరియు మన సహోదరులా ఆత్మల నిర్ధారణకు ఇతర సమయాలు కలవు. నూతన క్రైస్తవుడు తొట్రిల్లుదురు మరియు పడిపోదురు, అయితే ఎదిగినవారికి అలా సంభవించడం అతి తక్కువ. మనము నూతనమైన క్రైస్తవులతో సహవాసము కలిగి మరియు వారితో ఆహారము పంచుకొనుటకు ప్రత్యేకమైన ప్రయత్నము చేయాలి. కలిసి భోజనము చేయుట అనునది సంపూర్ణమైన సహవాసమునకు మరియు అంగీకరామునకు చిహ్నమైయున్నది.

**“(మన) జిహ్వాఫలము”లోని అంతర్భావము (13:15)**

దేవునికి మన స్తుతి యాగము మన “జిహ్వాఫలమైయున్నది” (వచనము 15). మనుష్యుల “పెదవుల” లోనుండి వచ్చునది ఏదో అది హృదయములో మొదలవుతుంది; అది ఒక మానవ సంబంధమైన సాంకేతిక వాయిద్యము రూపొందించి, దాని ద్వారా తెలియపరచగలిగేదేదో ఒకటి కాదు. దేవుడిచ్చిన తాలంతులను ఆయనను స్తుతిచ్చుటకు వినియోగించాలని చాలామంది చెప్తూతూ ఉంటారు. ఒకని “తాలంతును” (దేవుడు ఇచ్చినదైనా లేక సమాజముగా వృద్ధిచెందినదైనా) ప్రదర్శించడములో స్వయం గౌరవాన్ని కొరుకొనే ప్రమాదము ఉంది. క్రీస్తు శరీరములోని సభ్యులందరు పాడవలనని కోరబడ్డారు – దేవుని స్తుతించడము మాత్రమే కాకుండా, ఒకనికి ఒకడు “బోధించుచు బుద్ధిచెప్పుచు” ఉండాలి (కొలొస్సయులకు 3:16) ఈ “జిహ్వాఫలము” క్రైస్తవులందరినుండి రావలసియున్నది, నైపుణ్యము గల ఏ కొద్ది మంది ద్వారా మాత్రమే కాదు.

ఈ రెండు వచనాలు దేవునికి స్తుతియాగము చెల్లించమని ప్రతి క్రైస్తవునికి అజ్ఞాపిస్తున్నాయి. ఎఫెసీయులకు మరియు కొలొస్సయులకు వ్రాసిన పత్రికలోని వాక్యభాగలు సంఘములోని తక్కువ స్థాయిలోని గాయకులైన లేక ఉత్తమమైన గాయకులైన వారితో నిమిత్తము లేకుండ, సంఘమంతా కలిసి పాడుటను ఆజ్ఞాపించి యున్నదని తెలియజేస్తున్నాయి. బహిరంగా ఆరాధనలో “మనమందరము” (వచనము 15) పాలివారు కావాలి మరియు ఇక్కడ “మన జిహ్వాఫలము”లను అర్పించుట అవసరమైయున్నది.

**క్రైస్తవుల అర్పణ (13:15, 16)**

హెబ్రీయుల పత్రిక మోషే సంబంధమైన బలులు నేడు అర్పించుట అనవసరమని నొక్కి వక్కాణిస్తూ ఉన్నది. పాత విధానము గతించి పోయినది. అది ఒక మనిషిని దేవుని యొద్దకు నిజముగా తీసుకొని రాలేదు, ఎందుకనగా అది పాపములను పూర్తిగా క్షమించలేదు. క్రొత్తనిబంధనలోని అర్పణలు దేవునికి మరియు క్రీస్తుకు స్తుతి రూపములో అర్పించబడుతున్నాయి. మన ఆరాధన అంతయు యేసుక్రీస్తు ద్వారా, ఆయన నామము

ద్వారా మాత్రమే మనము దేవుని చేరుకొనగలము. దీనిని ప్రతి పాటలో మరియు ప్రతి ప్రార్థనలో చెప్పిన చెప్పకపోయిన మనము ఆయన నామముచే "బంధింపబడియున్నామని" గ్రహించాలి, అంటే ఆయన అధికారము చేత మనము పరిపాలించబడుతున్నాము (కొలొస్సయులకు 3:17).

"ఆయన ద్వారా మనము దేవుని ఎల్లప్పుడును, *స్తుతియాగము* చేయుడము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు, జిహ్వాఫలము" అర్పించవలనని (వచనము 15; నొక్కిపిలికినది చేర్చబడినది) క్రైస్తవులు ఆజ్ఞాపించబడియున్నారు. ఏది ఏమైనప్పటికి, భక్తిహీనులు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింపరు (చదువు రోమీయులకు 1:21). జీవితములో దేవుని ఆశీర్వాదములు పొందుచు ఉన్న నాస్తికునికి కృతజ్ఞతలు చెల్లించుటకు ఎవరూ లేకపోవడం ఎంత విచారకము! కృతజ్ఞతాభావము మరియు స్తుతించుట అనేవి మన జీవితమును ఫలవంతముగా చేస్తాయి.

ఒక క్రైస్తవుడు ఇతరులతో కలిసి "పంచుకోవడము" (పాలు పొందటము)లో బాధ్యత కలిగియున్నాడు, ఎందుకనగా 16 వచనములోని "*koinoia*" అను గ్రీకు మాటకు భావము అదైయున్నది. మత సంబంధమైన సేవా కార్యములు ఇష్టపూర్వకముగా చేయుటకు సన్నద్ధులమై మనము ఉండవలసియున్నది, అవి "సజీవయాగములు"తో కూడియున్నవి (చదువు రోమీయులకు 12:1, 2). మన పాఠానికి సంబంధిచిన 16వ వచనము ప్రకారము, సత్క్రియలు చేయడము కూడా "బలియాగము" అయివుంటుంది.

అవసరతలో ఉన్నవారికి ప్రేమపూర్వకముగా సత్కార్యములు చేసి సహాయము చేయడము మరియు దయచుపించడము బహుశా, మనము సమర్పించగలిగిన అన్ని అర్పణలకంటే ఎంతో ఉన్నతమయినవిగా ఉన్నాయి. "తండ్రియైన దేవునియెదుట పవిత్రమను, నిష్కళంకమైన దైవభక్తి యేదనగా – దిక్కు లేని పిల్లలను, విధవరాండ్రను వారి ఇబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోక మాలిన్యము తనకంటకుండ తన్ను తాను కాపాడుకొనుట" (యాకోబు 1:27 NEB) అని యాకోబు తెలియజేస్తున్నాడు. "దిక్కులేని పిల్లలను మరియు విధవరాండ్రను వారి అవసరతలలో ఆధరించుట మరియు లోకములోని పాపమును అంటించుకొనకుండా ఉండటము" అని NRSV బైబిలులో వ్రాయబడియున్నది. ఇటువంటి దయాపూర్వకమైన యాగములు చేయుట ద్వారా, మేలు చేయుచు సంచరించుచుండిన యేసును మనము అనుకరిస్తున్నాము (అపొస్తలుల కార్యములు 10:38). ఈ పరీక్ష ద్వారా మనము తీర్పు పొందుదుము (మత్తయి 25:34–46). రాజులైన యాజక సమూహముగా మన మంచి క్రియలు మనమర్పించు "ఆత్మసంబంధమైన" బలులైయున్నాయి (1 పేతురు 2:5).

### పెద్దల పని ఏమిటి? (13:17)

పెద్దరికము అనేది స్థానిక సంఘములో దేవుడు నియమించిన అధికారముగా ఉన్నది. "దేవుడు ఈ విధముగా చెప్పుచున్నాడు" అనే దానిని నిర్లక్ష్యపెట్టి సంఘపెద్దల స్థాయి కొన్ని స్థానిక సంఘాలలో తక్కువ ప్రాముఖ్యలగలదిగాను, తక్కువ గౌరవ ముగలదిగాను, ప్రజల చేత కేవలము ఎన్నుకొనబడివారుగాను కొనసాగుతున్నది. ఎక్కడైతే దేవుడు తన కట్టడలను నిర్దిష్టగా తెలియజేసియున్నాడో, అక్కడ వారు దేవుని చిత్తాన్ని జరిగించుటకు

బాధ్యతగలవారైయున్నారు.

రక్షింపబడిన వారిని సంరక్షించి కాపాడవలసిన పనిని పెద్దలు చేయవలసియున్నది. ఆత్మల పోషణ పెద్దల ప్రాథమికమైన పనియైయున్నది మరియు అపొస్తలుల రెండవ ప్రాధాన్యతగల పనియైయున్నది. అపొస్తలులు కొంతకాలము పెద్దలు మరియు పరిచారకుల బాధ్యతలను కూడా నెరవేర్చిన వారుగా కనిపిస్తున్నప్పటికి, కొన్ని బాధ్యతలను అర్హతగలిగిన మనుష్యులకు మరియు స్థానిక నాయకత్వమునకు అప్పగింపబడినది. అపొస్తలుల కార్యములు 6:1-7లో కొంత మందిలు మనుష్యులను సంఘ కార్యక్రమములను పర్యేక్షించుటలో సహాయము చేయుటకు అపొస్తలులు నియమించారు, తద్వారా అపొస్తులుల దేవుని వాక్యమును ప్రకటించు పన్నియందు ఆటంకము లేకుండ కొనసాగుదురు. (అపొస్తలులు సువార్తికులుగా కూడా పని చేసియున్నారు.) ఏడుగురు మనుష్యలు సంఘము చేత ఎన్నుకొనబడిన తర్వాత, అపొస్తలులు వారిని సేవా కార్యక్రమములు చేయుటకు నియమించారు. సంఘ పెద్దలు ఏమి పని చేయువలెనో అనుటకు ఇది నిశ్చయముగా ఒక మాదిరియైయున్నది: వారు ఆత్మల విషయమై శ్రద్ధగలవారై కాయుచు ఉంటారు మరియు బాధలో, ఆకలితో ఉన్నవారి, గాయపడినవారి అవసరతలను తీర్చుటకు ఇతరులకు పని నియమించారు.

పెద్దలు వారి పర్యేక్షణ క్రింద ఉన్న సంఘ సభ్యులకు బోధించి ఉపదేశించే పని లేక సమస్తము క్రమముగా జరిగినట్లు చూసుకుంటారు (1 తిమోతి 5:17). వారు మనకు బోధించవలసినయెడల వారి ఉపదేశమును అంగీకరించాలి. వారు పరిపాలించే బాధ్యత కలిగియున్నారు, మరియు వారి పాలనకు విధేయత చూపించడము మన బాధ్యతమైయున్నది.[61]

సంఘమునకు సంబంధించిన వారి యొక్క సేవా పరిచర్యకు మనవంతు బాధ్యతగా పెద్దలను గౌరవించవలసిన వారమైయున్నాము, కాని వారు చేపట్టియున్న "కార్యాలయమునుబట్టి" కాదు.[62] "వారి పనినిబట్టి ప్రేమతో వారిని మిక్కిలి ఘనముగా మనము ఎంచవలసియున్నది" (1 థెస్సలోనికయులకు 5:12, 13). విభజనలను లేక భ్రష్టత్వమును నిషేదించుటకు మరియు సంఘము ప్రమాధములో ఉన్నప్పుడు హెచ్చరించే బాధాకరమైన బాధ్యత వారిదైయుంది.

**ఒక స్థానిక సంఘము ఒకే పెద్దను కలిగియుండుట ఆమోద యోగ్యమా? (13:17)**

"పెద్ద", "అధ్యక్షుడు", "పైవిచారణ చేయువాడు", "కాపరి", "సంఘ పెద్ద" అను పదాలు అన్నియు క్రొత్తనిబంధన సంఘములో ఒకే హోదాను, స్థాయిని తెలియజేస్తున్నాయి. నేడు కూడా ఆ విధముగా ఉండటము వాక్యానుసారమైన సత్యమైయున్నది. మానవ ప్రమేయమైన తలంపులు, ఆచారములు లేక నియమూవళులు బైబిలు అధికారమును దిక్కరించుచు, అవమాన పరుస్తూ, ఒకే 'సంఘ పెద్ద'ను కలిగియున్న సంఘాలు అనేకమున్నాయి. పెద్దలు అనే పదము క్రొత్త నిబంధనలో ఎల్లప్పుడు బహువచన రూపములోనే వాడబడినది (చూడు అపొస్తలుల కార్యములు 14:23; ఫిలిప్పీయులకు 1:1; 1 తిమోతి 4:14; తీతు 1:5). ఒకే నియంత కార్యములను అతిత్వరగా చేయవచ్చును, కాని అట్టి విధానము అనేకులు ఎవరైతే ఒకరితో ఒకరు సలహా సంప్రదింపులు ద్వారా పరస్పరము ఆలోచించి మేలైన నిర్ణయము

చేయడానికి అనుమతించదు. ఒకే వ్యక్తి కాపరియైయుండుట పరలోకపు అధికారమును ఉల్లంఘిస్తుంది; అటువంటి ఉదాహరణ (మాదిరి) క్రొత్త నిబంధనలో ఎక్కడ కనుగొనలేము.

**సువార్తికుల కొరకు సంఘము కొరకు ప్రార్థించుట (13:20, 21)**

పౌలు తరచుగా తనకొరకు సంఘము యొక్క ప్రార్థనలను కోరుకొన్నాడు. అతడు సంఘము యొక్క ప్రార్థనా శక్తిని విశ్వసించాడు, మరియు అదే విధముగా సహోదరుల కొరకు తరచుగా ప్రార్థించమని కోరియున్నాడు.

సంఘము, దానియొక్క సత్యసువార్తను ప్రకటించు వారి కొరకు అనుదినము ప్రార్థించాలి. ఎందుచేతనంటే, చాలామంది సభ్యులు ఒకప్పుడు చేసినట్లుగా ఎక్కువకాలము బైబిలు నియమ నిబంధనలను పట్టుకొని కొనసాగలేక పోవుచున్నారు. వారు ఒక ఉద్యోగము కొరకు లేక సామాజిక బంధాల కొరకు, రాజీపడుటకు శోధించబడుతున్నారు. వినే వారికి అది కష్టముగా ఉన్నపటికి, సత్యమును విడిచిపెట్టక ఎల్లప్పుడు బోధించే సువార్తికులు మనకు అవసరమైయున్నది. బైబిలు సంబంధమైన సూత్రములనన్నిటిని స్థిరముగా బోధించగలిగే స్థిరులైన మనుష్యుల అవసరతను మనము కలిగియున్నాము.

**హెబ్రీయుల కొరకు ప్రార్థన (13:20, 21)**

హెబ్రీ పత్రిక చివరి భాగములో ఆ పత్రిక యొక్క గ్రహీతల కొరకు ప్రార్థన మరియ దాని సందేశ సారాంశమంతయు కలిగియున్నది. క్రైస్తవులు ఏమైయుండాలి మరియు ఆ విధముగా ఎలా ఉండాలి అనువాటిని గురించి రచయిత సమీక్షించాడు. 20 మరియు 21 వచనములలోని ప్రతిపాదన ఈ భాగములోని కీలక భాగమైయున్నది. గొప్ప గొఱ్ఱెల కాపరి, మనకు దేవుని సమాధానమును మనకనుగ్రహించినట్లు అనుమంతించాలని ఈ వాక్యము సూచిస్తున్నాయి. ఆయన చేసిన దానిని మనము అన్నివేళల అర్థము చేసుకోలేకుండా ఉన్నప్పుడు, మనకు సంభవిస్తున్న ప్రతి విషయములో ఆయన హస్తము ఉన్నట్టుగా వెనుకకుతిరిగి ఆలోచించడానికి సమర్థులమై ఉండాలి.

ఈ ప్రక్రియ మధ్య మన కొరకు ప్రార్థించవలెనని యితరులను కొరాలి (13:18, 19), అది మనము ఊహించు దాని కంటే ఏంతో ప్రాముఖ్యమైయున్నది. రచయిత తన గ్రహితులైన సభ్యులను "ఆత్మసంబంధమైన పిల్లలు" అని సంభోందించినప్పటికి (5:11-14), ఆయన ఇంకను వారి పార్థనలను విలువైనవిగా భావిస్తున్నాడు. మన గురించి ప్రార్థించే ఎవరి ప్రార్థనలనైనను, ఎన్నికలేనివిగా మనము ఎంచకూడదు.

ఏ విధముగా ప్రార్థనలకు దేవుడు జవాబులను యిస్తాడు అనేది మానవ జ్ఞానమునకు అతీతమైయున్నది, కాని ఆయన చేస్తాడు అని దృఢముగా విశ్వసించవచ్చును. "సమాధాన కర్తయైన దేవుడు" "నిత్యనిబంధన సంబంధమైన రక్తము ద్వారా" మనకు అనుగ్రహించియున్నాడు. మానవుని చేత చేయబడిన ఒప్పందాలు (నిబంధనలు) మరువబడతాయి, కాని మన ఏకైక దేవుడు మనతో చేసినది నిత్యము నిలిచి ఉంటుంది. ఈ నిబంధన కేవలము యేసు క్రీస్తు రక్తము చేత మాత్రమే గాకుండా మృతులలోనుండి లేచిన ఆయన పునరుత్థానము వలన ఖచ్చితపర్చబడిన్నది. "క్రీస్తులోనికి" బాప్తిస్మము పొందినవారు (గలతీయులకు 3:26, 27) మరియు ఆయన ఎడల విశ్వాసములో నిలిచియున్నవారు ఆ నిత్య రక్షణకు సంబంధించిన నిశ్చయతను కలిగియున్నారు.

ఆయన చిత్తమును చేయుటకు దేవుడు మనలను "సన్నద్ధులనుగా" చేస్తాడు. ఇక్కడ వాడబడిన మాట "పరిపూర్ణత" (*teleios*) అని తెలియజేయడము లేదు, కాని అంతకంటే మించి, అది *katartizō* అనే మాటగా వాడబడినది, ఒక విరిగిన ఎముక సరిగా అతుకబడి, నయమయి, యధారీతిగా కావడమని అర్థమిచ్చుచున్నది. ఈ అతకబడుట (విలీనము చేయబడుట) అనేది మన సొంత ప్రయత్నము లేక శక్తి కాదు గాని, యేసు క్రీస్తు ద్వారా మాత్రమే సంభవించుచున్నది. మనకు కావలసినంత విశ్వాసము మనము కలిగియున్నప్పుడు, ఈ లోకములో ఆయన చిత్తాన్ని నెరవేర్చడానికి మనలోను, మన ద్వారాను దేవుడు కార్యము జరిగిస్తాడు (ఫిలిప్పీయులకు 2:12, 13).

హెబ్రీ రచయిత, దేవుడు మనకు ఏమి చేసియున్నాడో, మనకొరకు ఏమి చేయబోవుచున్నాడో, దానిని బట్టి దేవునికి స్తోత్రము చెల్లించుచున్న మాట లేకుండా పత్రికను ముగించడము లేదు. స్తోత్ర రూపకమైన మాట, (దైవస్తుతి) లేకుండా ముగించుటలేదు. మనము ఆయననుండి ఆశీర్వాదము పొందియున్నప్పుడే ఆయనను స్తుతించడము కాకుండా, అన్ని విషయములలోను స్తుతించాలి. నేను Michigan, Flintలో యౌవనస్తుడుగా ఉన్నప్పుడు మా సువార్తికుడైన, Hugo Allmond, బైబిలు తరగతిలో బోధించేవాడు, "దేవునికి స్తోత్రము చెల్లించకుండా ఎప్పుడు ప్రార్థన చేయకూడదు" అని చెప్పేవాడు. ప్రతీ ప్రార్థనలోను మొదటిగా దేవునికి స్తుతులు చెల్లించుట ద్వారా ఆ నియమాన్ని అనుసరించడానికి నేను ప్రయత్నము చేస్తునే ఉన్నాను.

**ఈ ప్రసంగమును సహించుడి (సహించుట) (13:22)**

"బుద్ధిచెప్పు వాక్యము" అను మాట ఒక ప్రసంగము కొరకై ఉన్నది (అపొస్తలుల కార్యములు 13:15). గ్రీకు మాటమైన "exhort"కు ఇక్కడ 3:13లో అదే విధమైన అర్థాన్నిచ్చు "ప్రోత్సహించు" అను మాట ఉన్నది, ఒకరికొకరము దీనిని చేయుటకు బుద్ధి చెప్పుచున్నాడు.

మనలను శ్రేష్ఠమైన జీవితానికి మరియు ఉత్తమమైన సేవకు పురికొల్పుటకు ఉద్దేశించిన పాటలను సహించుట ఎంతో కష్టము కదా! గద్దింపబడి యుండుటకు మనము ఇష్టపడము. కొన్ని సార్లు "నాకు బోధించవద్దు!" అని చెప్పుతాము. బహుశా రచయితకు తెలిసినదేమిటంటే, కొంత మంది పాఠకులు అతడు వారిని గద్దిస్తున్నాడు అనుకొంటారు, అందుచేత అతడు వారిని సహనముతో ఉండటానికి మరియు నేర్చుకొనిని దానిని చేయుటకు ప్రయత్నము చేస్తూ ఉండాలని విజ్ఞప్తిచేయుచున్నాడు. హెబ్రీ పత్రిక కేవలము ఆలోచించడానికి సంబంధించిన పుస్తకము మాత్రమే కాదు; అది కార్యసాధనను కోరుచున్నది. "హెబ్రీయులకు వ్రాసిన పత్రిక కార్యసాధనకు దేవుని బాకా నాదపు పిలుపైయున్నది."[63]

---

సూచనలు

[1]This explanation is based on Craig R. Koester, *Hebrews: A New Translation With Introduction and Commentary*, The Anchor Bible, vol. 36 (New York: Doubleday, 2001), 554–56, n. 453. [2]Ibid., 556. [3]This love is *phileō* (a natural love) accompanied by *adelphos* ("brother"). *Agapē* ప్రేమ తనను తాను అర్పించుకొనువంటింది, దేవుని ప్రేమలాంటింది. ఎందుకనగా అది సూత్రాల మీద ఆధారపడియున్నది (1 యోహాను 4:19). అయితే సెప్టూజెంటులో (LXX) *phileō* and *agapē* కొన్ని సార్లు పర్యాయ పదముగా వాడబడినది.

[4]Donald Guthrie, *The Letter to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich:. Wm. B. Eerdmans Publishing Co., 1983), 268. [5]Clement of Rome *Epistle to the Corinthians* 10.7; 11.1. [6]సువార్త నిమిత్తము పరదేశులు మీ యిట్టికి నేరుగా రావచ్చును, కాని జైల్లో ఉన్నవారు మన కొరకు ఎదురు చూస్తూంటారు. జైలు ఉన్నవారిని దర్శించమని యేసు చెప్పారు (మత్తయి 25:36). (Neil R. Lightfoot, *Jesus Christ Today: A Commentary on the Book of Hebrews* [Grand Rapids, Mich.: Baker Book House, 1976], 247.) ఆ దినాలలో చెరసాలలోని శ్రమలు ఘోరముగా ఉండేవి. నివసించడానికి చిన్న రోత గది, శబ్ధ కాలుష్యం, ఆహార మరియు నీతి కోరత; ఏ కారణము లేకుండా చరసాల కాల వ్యవధి పొండిగింపబడుతుంది. ఆది పరిశుద్ధిలు చెరసాలను దర్శించినప్పుడు వారు కూడ బంధించబడుదురు. ఇలాంటి కొన్ని చెరసాల పరస్థితిలు Arthur W. Pink, *An Exposition of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 1121లో వివరించబడియున్నది. [7]F. F. Bruce, *The Epistle to the Hebrews*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 392. [8]జాతియ న్యాయ స్థానాలు సలింగా "వివాహాని" అంగీకరించిన దేవుడు దానిని "వివాహమని" అంగీకరించడు. [9]Jimmy Allen, *Survey of Hebrews*, 2d ed. (Searcy, Ark.: by the author, 1984), 155. [10]Thomas Hewitt, *The Epistle to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1960), 206.

[11]Bruce, 393, n. 36. చూడు 1 థెస్సలొనీకయులకు 4:6, *pleonekteō* అను పదమును "మోసము" అని తర్జుమా చేయబడియున్నది. "అవకాశము చేసుకొని" లైంగిక కార్యములను చేయుటను అర్థమిచ్చుచున్నది. [12]ధనాపేక్ష ఒకరిని పెద్దగా సేవ చేయుటకు అనర్హునిగా చేయును. (చూడు 1 తిమోతి 3:3; 6:10.) కొలొస్సయులకు 3:5లో ధనాపేక్ష "విగ్రహారాధనగా" సూచించబడినది. [13]Bruce, 393. [14]Kenneth Samuel Wuest, *Hebrews in the Greek New Testament for the English Reader* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1951), 233. [15]గ్రీకులో రెండు సార్లు నకారాత్మక ప్రయోగం ఒక విషయాని ఒత్తి చెప్పుటను సూచిస్తుంది. [16]పాత నిబంధనలోని ఏ ఒక్క వాక్య భాగములోను ఈ ఉల్లేంఖనము ఉన్నది ఉన్నట్లుగా కనిపించదు. అయితే ఉన్న రూపములోనే Philo *On the Confusion of Tongues* 32లో కనిపిస్తుంది. రెండు కూడ సుపరిచిత్తమైన మాటలను ఉల్లేఖిస్తున్నాము లేక ఉన్నికలో లేని LXX సెప్టూజెంట్ ప్రచరుణలో ఉండి తీసుకొని ఉపయోగించబడినది. (Gareth L. Reese, *A Critical and Exegetical Commentary on the Epistle to the Hebrews* [Moberly, Mo.: Scripture Exposition Books, 1992], 236, n. 13.) [17]Pink, 1151. [18]Wuest, 234. [19]యోహాను 10:27–29 మనలకు మనమే ఏమీ చేసుకొందుమో దానిని గురించి సూచించుటలేదు గాని, దేవుని చేతిలోనుండి ఎవరు మనలను అపహరించలేరని అర్థమిచుచున్నది. [20]కీర్తనలు 118 పండుగలలో తరచుగా యూదులచే ఉపయోగించబడిన ప్రఖ్యాత కృతజ్ఞత కీర్తనయైయున్నది (Guthrie, 270).

[21]Lightfoot, 248. [22]లేని హేబెలు హత్య చేయబడ్డాడు (11:4), ఇశ్రాయేలిలు బానిసులుగా అగౌరవ పర్చబడ్డారు (11:25), నీతిమంతులు చంపబడ్డారు (11:35–38), మరియు యేసు సిలువవేయబడ్డాడు (12:1–4). (Craig R. Koester, *Hebrews: A New Translation with Introduction and Commentary*, The Anchor Bible, Vol. 36 [New York: Doubleday, 2001], 566.) [23]హెబ్రీ పత్రిక వ్రాసే కాలనికి యోహాను గారు యూదయాని విడిచివెళ్లాడు. అతడు ఇంక జీవించి యుండగానే అతని గతి గురించి చదువరలకు తెలిసి ఉండలేదు. [24]Lightfoot, 249. [25]క్రొత్త నింబంధనలో "విశ్వాసము" అనే పదము యొక్క నాలుగు రకాలైన వాడుకను గురించి Pink వివరించాడు: "trust—విశ్వాసముగా" (మత్తయి 9:22); నమ్మవలసినవి (అపొస్తలుల కార్యములు 14:22; రోమీయులకు 10:8; యూదా 3); విశ్వాస క్రియలు మరియు ఫలములు (1 థెస్సలొనీకయులకు 3:6; యాకోబు 2:18); విశ్వాసానికి నమ్మకంగా ఉండుట (మత్తయి 23:23; రోమీయులకు 3:3). (Pink, 1186.) [26]ఈ పదబంధం Edward Fudge, *Our Man in Heaven: An Exposition of the Hebrews* (Athens, Ala.: C. E. I. Publishing Co., 1973)నుండి వచ్చింది. [27]ప్రకటన గ్రంథం 5 మరియు 6 అధ్యాయాలలో విప్పబడిన ముద్రలు ఇప్పుడు దేవుని గొఱ్ఱెపిల్ల దీనిని ఎరిగియున్నాడని సూచిస్తుంది. ఆయన భవిషత్ విషయమైన జ్ఞానమును గ్రహింపును కలిగయుండుటకు యోగ్యుడు (5:12). [28]క్రొత్తనిబంధనలో అనేకమైన ఇలాంటి హెచ్చరికలు యివ్వబడ్డాయి. రోమీయులకు 16:17, 18; 1 తిమోతి 6:20, 21; తీతు 3:9–11; 2 పేతురు 3:16). [29]"బోధ" అనునది "ఉపదేశము" లాంటి పదము (చూడు KJV.) [30]Raymond Brown, *The Message of Hebrews: Christ Above All*, The Bible Speaks Today (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1982), 257.

[31]భౌతికమైన బలిపీఠము లేక బలిఅర్పణ లేనందున మొదటి శతాబ్దపు క్రైస్తవ్యానికి సారాంశం లేదని కొందరు సాదారణమైన అభ్యంతరమును తెలుపుతున్నారు. మతమునకు సంబంధించిన దృశ్యమైన ఉపకరణములు క్రైస్తవ్యానికి లేనందున,

వారు దేవుడు లేనివారని నింధించబడ్డారు – నాస్తికులైయున్నారు. దేవాలయం, బలిపీఠం, బలిఅర్పణలు, యాజకులు, మరియు ఆచారాలు సంఘములో అవసరం లేనివి. మన బలిఅర్పణ శ్రేష్ఠమైనది ఏలాయేనగా క్రీస్తే బలియైయున్నాడు. [32]Robert Milligan, *A Commentary on the Epistle to the Hebrews*, New Testament Commentaries (Cincinnati: Chase and Hall, 1876; reprint, Nashville: Gospel Advocate Co., 1975), 489. [33]10 నుండి 13 వచనాలు ప్రభు బల్లతో నేరైన సంబంధం లేదు. యోహాను 6:51, 53 54లో చెప్పబడిన "జీవాహారమైన" క్రీస్తును తినుటను గురించిన దానికి అక్షర్థాముగా ఎలాంటి సంబంధం లేదు. యేసు ఆ మాటలు చెప్పిన తరువాత "శరీరము కేవలము నిష్ప్రయోజనము, నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమైయున్నవి" అని యేసు సూచిచాడు (యోహాను6:63). నిజముగా మనము క్రీస్తు శరీరమును మరియు ఆయన రక్తమును భుజిచించగలిగినప్పటికిని దాని వలన ఆత్మసంబంధమైన ఏ ఏ ప్రయోజనము లేదు. ఆయన శరీరమును భుజించుటవలన ఆయనతో పాలివారం కాముకాని ఆయన మాటలకు విధేయులగుట వలన పాలివారమగుదుము. యోహాను 6:53, 54, 63లో ఉన్న అర్థం ఇది. యేసు "తీనుట" అని మాటలాడినప్పుడు ఆయన తన ఉపదేశములోని ఆత్మసంబంధమైన స్వభావమును గురించి సూచిస్తున్నాడు. దానిని సపూర్ణంగా "మింగాలి," "జీర్ణించుకోవాలి" మరియు క్రైస్తవునిలో భాగం కావాలి. ఒకడు భౌతికంగా తీనిన లేక తీనకపోయిన అతని ఆత్మను రక్షించలేదు లేక నశింపచేయలేదు. [34]Bruce, 399–400. [35]పాతనిబంధనలో కొన్ని జంతువులను మరియు ప్రజలను గవని వెలుపలకు తీసుకొనివెళ్ళుదురు: నాదాబు అబీహుల శరీరములను (లేవీయకాండము 10:4, 5); రాళ్ళతో చంపబడవసిన దేవధూషకును (లేవీయకాండము 24:14, 23); మిర్యాము కుష్ఠగలదైనప్పుడు పాళెము వెలుపల ఏడు దినములు ఉండెను (సంఖ్యాకాండము 12:14, 15); మరియు విడచిపట్టబడు మేక లేవీయకాండము 16:20–22). [36]పూర్వపు పట్టణము ప్రాకారము మొదటి శతాబ్దములోని పట్టణపు ప్రకారపు స్థలము కాదు. [37]త్వరలో "అదృశ్యముగువాటి" స్వరూపమును గురించి 8:13పై యున్న వ్యాఖ్యానమును మరొక సారి ఆలోచించు. [38]Bruce, 402. [39]Koester, 577. [40]7:12–14పై యున్న వ్యాఖ్యానమును పునరాలోచించు.

[41]Lightfoot, 252. [42]ఈ శీర్షిక రోముకు అన్వయిస్తుంది, ఆ పట్టణం మరియు వాటికన్ అనేకులకు "ఆ సంఘమునకు" ప్రతినిధ్యంగా ఉంది. అయితే ప్రభు సంఘము నిత్యమైనది (చూడు దానియేలు 2:44; మత్తయి 16:18). [43]Bruce, 404. [44]Hewitt, 210. [45]Wuest, 239. కీర్తనకారులు అర్పణలు నోటి మాటల అర్పణలైయుండవచ్చని గుర్తించారు (కీర్తనలు 50:14, 23; 51:15–17; 107:22). [46]Reese, 244. [47]Koester, 572. [48]Bruce, 407–8. "కాయు" అను మాట యెహేజ్కేలు 3:18–21లోని హెచ్చరికను సూచిస్తుంది. [49]అట్టి నివేదిత అంత్యా తీర్పునందు యివ్వబడును, "చేయు" అనే పదము జరిగించుచున్న కార్యమును సూచించుచున్నది. [50]చూడు రోమీయులకు 15:30; 2 కొరింథీయులకు 1:8–11; ఎఫెస్సీయులకు 6:19; కొలొస్సయులకు 4:3; 1 థెస్సలొనీకయులకు 5:25; 2 థెస్సలొనీకయులకు 3:1.

[51]రోమీయులకు 15:33; 16:20; చూడు 1 కొరింథీయులకు 14:33; 2 కొరింథీయులకు 13:11; ఫిలిప్పీయులకు 4:9; 1 థెస్సలొనీకయులకు 5:23; ఆయన "సమాధాన కర్తయని పిలువబడ్డాడు" 2 థెస్సలొనికయులకు 3:16. [52]ఈ పత్రికలో ఈ ఒక్క స్థలములో మాత్రమే యేసు "కాపరి" అని పిలవబడ్డాడు. ఈ వాక్య భాగం యెషయా 63:11 (LXX) నుండి వచ్చినది. [53]"మృతులో పునరుత్థానము" అనే ప్రాథమిక సిద్ధాంతము ఇతరులు లేపబడుటకు మూలాధారముగా యేసుక్రీస్తు యొక్క పునరుత్థానము పూర్వాలోచనయైయున్నది (6:2). [54]Brooke Foss Westcott, *The Epistle to the Hebrews: The Greek Text with Notes and Essays* (London: Macmillan & Co., 1889; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), 449. [55]ఆమేన్ అనే పదము సెప్టూజంట్‌లో *genoito* ("అలాగగును గాక") అని తరచుగా అనువాదించబడినది, అయితే ఈ వాక్యభాగము "హీబ్రునుండి గ్రీకు భాషకు భాషాంతరీకరించబడినదో తెలుపుతుంది. మరియు తోలి సంఘములో విరివిగ ఉపయోగించబడినది." (Koester, 574). [56]అపొక్రిప పుస్తకలైన 2 మెక్కాబియులు మరియు బర్నబా పత్రికను సంక్షిప్తమైనదిగా లేక్కించారు, అవి హెబ్రీ పత్రికకంటె పొండవైనవి అయినప్పటికిని. ఈ రచనాలల సంక్షిప్తను గురించి 2 మెక్కాబియులు 2:31, 32; బర్నబా పత్రిక 1:5లో సూచించబడినది. [57]ఆ కాలములో తను చదివినట్టు Raymond Brown చెప్పుకున్నారు. (Brown, 270.) [58]Lightfoot, 255–56, N. 10. [59]"ఇటాలినుండి" (NASB;NIV) అనునది రోమునుండి వెళ్ళి బయట జీవిస్తున్న ఇటాలియన్‌లను అను భావమును ఏటవాలుగా చెప్పుట మరియు భాషాంతరమునైయున్నది. [60]చూడు రోమీయులకు 16:24; 1 కొరింథీయులకు 16:23; 2 కొరింథీయులకు 13:14; గలతీయులకు 6:18; ఎఫెస్సీయులకు 6:24; ఫిలిప్పీయులకు 4:23; కొలొస్సయులకు 4:18; 1 థెస్సలొనీకయులకు 5:28; 2 థెస్సలొనీకయులకు 3:18; 1 తిమోతి 6:21; 2 తిమోతి 4:22; తీతు 3:15; ఫిలేమోను 25.

[61]Milligan, 493. [62]James Thompson, *The Letter to the Hebrews*, The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1971), 182. [63]James T. Draper, Jr., *Hebrews, The Life That Pleases God* (Wheaton, Ill.: Tyndale House Publishers, 1976), 392.